వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 11, నవంబర్ 2023 | 16 పేజీలు


# బిఆర్ఎస్ విజయానికై ఆహర్నిశలు కృషిచేయాలి

## ఎంపి కవిత



కురవి, నవంబర్10, ప్రభాతవార్త

డోర్నకల్‌నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ విజయంకై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆహర్నిశలు కృషిచేయాలని మహబూబాబాద్‌జిల్లా పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆలయంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకొని

2లో..

- కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.షణ్ముఖ రాజన్
- రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ పరిశీలన...



# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా... పరిశీలించాలి

వివరాలు 16 లో..



వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త

అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్. షణ్ముఖ రాజన్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం గత శుక్రవారం ప్రారంభమై శుక్రవారం చివరి రోజు జిడబ్ల్యు ఎంసిలోని 106 వరంగల్ తూర్పు రిట్నరింగ్ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్‌ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గత శుక్రవారం నుంచి ఇప్ప టి వరకు వేసిన నామినేషన్ల గురించి

# కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు ఒకే నాణానికి ఉన్న.... బొమ్మబొరుసు లాంటివి

## కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



16 పేజీలో...

ప్రభాతవార్త- బాలసముద్రం

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో ఒకే నాణానికి ఉన్న బొమ్మ బొరుసులాంటివని కేంద్ర సమాచార, యువజన క్రీడా శాఖ మాత్యులు అనురాగ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం హన్మకొండలోని భారతీయ జనతా పార్టీ మీడియా సెంటర్లో వారు మాట్లా డుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఒకే నాణానికి ఉన్న బొమ్మ బొరుసులాంటవని కాంగ్రెస్ బిఆర్ఎస్ పరిపాలనని చూసినట్లయితే రెండు కూడా అవి నీతిని నమ్ముతాయి కుటుంబ రాజకీయాలు చేస్తాయి. ఒకదాని వెనుక ఒకటి పెద్ద పెద్ద కుంభకోణాలకి పాల్పడుతుంటాయన్నారు. తప్పు చేసిన వారిని నరేంద్రమోడి ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. అది లిక్కర్ స్కాం అయినా ఏ కుంభ కోమైన సరే జైలు ఊసలు లెక్కపెట్టవలసిందే అన్నారు. ఈ తెలంగాణ ప్రభుత్వం దళితులకు బందిస్తానని మూడెకరాల భూమి ఇస్తానని దళిత ముఖ్యమంత్రి చేస్తానని హామి ఇచ్చి 50 లక్షల కోట్లు దళితులకి గిరిజనులకి ఖర్చు పెడు తామని చెప్పి ఈ రోజు ఎవరికి ఎటువంటి మేలు చేయకుండా ఈ ముఖ్యమంత్రి

# ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి



8లో...

- కలెక్టర్ సిక్తపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మిషన్ 29 కార్యక్రమంలో భాగంగా అర్బన్‌లో ఓటింగ్ శాతం పెరిగేలా అవసరమైన అన్ని చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మిని కాన్ఫరెన్స్ హాల్‌లో మిషన్ 29 కార్యక్రమం కింద ఓటింగ్ పెంపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును ఈ నెల 30వ తేదిన వినియోగించుకొనే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. వంద శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే సంకల్పంతో గ్రామాలు, అర్బన్‌లో ప్రచారం చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వరకు నడవలేని 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే విధంగా ఎన్నికల సంఘం ఈ సంవత్సరం ఉద్యోగుల తరహాలోనే వారికి

# ఓటర్ గుర్తింపు కార్డులను నేరుగా అందజేస్తున్నాం



2 లో..


## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ప్రభాతవార్త

జిల్లాలో నెలరోజుల్లోనే ఎపిక్‌కార్డులను జారీ చేయుటకు చర్యలు తీసుకోగా 53వేల కార్డులను పోస్టల్‌శాఖ ద్వారా నేరుగా ఇంటికే పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశమందిరంలో అఖిలపక్ష పార్టీ ప్రతినిధులకు అసెంబ్లీ ఎన్నికల పనితీరును వివరించారు. నవంబర్ 3 నుండి 10వరకు నామినేషన్ల పర్వం నిర్విఘ్నంగా కొనసాగినట్లు తెలియ జేశారు. 15న పూర్తి వివరాలు తెలియ జేస్తామన్నారు. 11వ తేదీ నుండి ఓటరు స్లిప్‌ల పంపిణీకి చర్యలు తీసు కుంటు న్నామని 14న ఇంటింటికి

# కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళికబద్ధంగా చేపట్టాలి

- ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక, ఎస్పి



16లో..

మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు జరిగే పోలింగ్ అయిన ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలోని టిఎస్ డబ్ల్యు ఆర్ఎస్ స్కూల్లో 101 డోర్నకల్ నియోజకవర్గం, 102 మహబూ బాబాద్ నియోజకవర్గంలో

# ఓటర్ గుర్తింపు కార్డులను నేరుగా అందజేస్తున్నాం

**మొదటి పేజి తరువాయి :**

అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. సువిధ యాప్ ద్వారా గడువులోపు ప్రచారరథాలకు అనుమతులు తీసుకోవాలన్నారు. నవంబర్ 30న పోలింగ్ ఉన్నందున గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు పార్టీ ప్రతినిధులు ఏజెంట్లను ముందుగానే గుర్తించి తమకు పేర్లను అందజేయాలన్నారు. అదేవిధంగా కౌంటింగ్‌లో కూడా ఏజెంట్‌ల పేర్లను ముందుగానే ఇవ్వాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లపై పార్టీ ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని, ఎబిసిడి అని గుర్తింపు ఇవ్వడం జరిగిందని స్టిక్కర్ ఉన్న ఈవియంలు ఎన్నికలకు ఉపయోగించుకోవడం జరుగుతుందని సి, డి ఈవిఎంలు ట్రెనింగ్ అవేర్నెస్ కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వనరులు దోచుకోవడానికే బీఆర్ఎస్

### వారు గెలిస్తే సహజవనరులు లూఠీ

### కాంగ్రెస్ పార్టీలో చేరిన పగిడిపల్లి వెంకటేశ్వర్లు

*మంగపేట నవంబర్10, ప్రభాతవార్త*

ములుగు జిల్లాలో ఉన్న సహజ వనరులను దోచుకోవడానికే ములుగులో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు నాయకులు వరుస కడుతున్నారని, ఎప్పుడూ కనిపించని వ్యక్తులు నేడు గ్రామాల్లో తిరుగుతున్నారని వారి మాయమాటలు వమ్మవద్దని నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే మీఇంట్లో వ్యక్తిని, ఏఇంటిలో సమస్య ఉన్నా ఆఇంటి బిడ్డగా అండగా ఉంటున్న తనను గెలిపించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మంగపేట మండలంలోని తొండ్యాల, కోమటిపల్లి, కొత్తూరు మొట్లగూడెం, మంగపేట, భోరునర్సాపురం, చెరుపల్లి, తిమ్మంపేట, బుచ్చంపేట, బాలన్నగూడెం గ్రామాల్లో సీతక్క విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు హారతులు ఇచ్చి సీతక్కపై పూలవర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లా డుతూ తెలంగాణాలో ఉచిత విధ్యుత్‌ను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నని ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు ఋణమాఫీ చేసింది కాంగ్రేస్ పార్టీ కాదా అని ఆమె ప్రశ్నించారు. లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రాజెక్టులు కట్టి తెలంగాణాను సస్యశ్యామలం చేస్తాం అని చెప్పిన కేసీఆర్ మేడిగడ్డ కుంగిపోయిందని దానిలో ఢొల్లతనం బయటపడిందని, ఇక కాళేశ్వరం మిగిలి ఉందని కోట్లాది రూపాయలు కాజేశారని తాము అధికారంలోకి వస్తే అవినీతిని బట్టబయలు చేస్తామని ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈఎన్నికల్లో ప్రజల మనిషిని నాకు ఓటువేస్తారా లేక ప్రజల సొమ్మును, సహజ వనరులు దోచుకునే మాఫియాకు ఓట్లు వేస్తారో ప్రజలు నిర్ణయం తీసుకోవాలని సీతక్క కోరారు. గ్రామాల్లో సీతక్కకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.



కాంగ్రేస్‌లో చేసిన మాజీ ఆత్మ చైర్మెన్ పగిడిపల్లి.

మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఆత్మ చైర్మెన్ బీఆర్ఎస్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు సీతక్క సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఆయన్ను సాదరంగా పార్టీలోకి పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. పగిడిపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రేస్‌లో చేరడం పార్టీకి మండలంలో బలం పెరిగిందన్నారు సీతక్క. తనను గెలిపిస్తే కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తామని పేద ప్రజలకు, సామాన్యులను ఆదుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# ఎర్రసైన్యం...గులాబీవశం

### కమ్యూనిస్టుసింహం....
### కారుపార్టీకి పయనం..
### రావులపల్లి చేరిక...రాజకీయాల్లో కాక.?
### కెటిఆర్ సమక్షంలో గులాబీ కండువా
### భద్రాద్రి బిఆర్ఎస్‌కు కొండంత బరోసా
### రాంప్రాద్‌కోసం ఖమ్మం కేంద్రంగా మంత్రాంగం
### నియోజకవర్గం వ్యాప్తంగా ఆయన ప్రభావం
### రసవత్తరం...భద్రాచలం రాజకీయం

భద్రాద్రి కమ్యూనిస్టు పార్టీలో 'కారు' కలకలం... నియోజక వర్గంలో సిపిఐపార్టీకి అత్యంత కీలకమైన నాయకుడు గులాబీగూటికి చేరుతు న్నట్లుగా దాదాపు ఖరారైన నేపధ్యంలో భద్రాద్రి రాజకీయాలు రసవత్తరంగా మారుతు న్నాయ నడంలో ఎలాంటి సందేహంలేదు. గత ఎన్నికల్లో పొత్తు ధర్మంలో భాగంగా కాంగ్రెస్ గెలుపులో కీలకంగా వ్యవహరించిన భద్రాద్రి సిపిఐ అగ్రనేత కారుతో పయనించేదిశగా వేస్తున్న అడుగులు ఓ వైపు కమ్యూనిస్టుపార్టీకి మరోవైపు కాంగ్రెస్‌కు తీరని నష్టమనే చెప్పాలి.

*ప్రభాతవార్త ప్రతినిధి ములుగు జిల్లా*

కారుతో జతకట్టే దిశగా కమ్యూనిస్టుపార్టీకి చెందిన కొందరు కీలకనేతలు తీసుకుంటున్న నిర్ణయాలు భద్రాచలం నియోజకవర్గంలోని రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చేలా కనిపిస్తున్నాయి. భద్రాద్రిలో ఈసారి ఎలాగైనాపాగా వేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ అనేక కీలకమైన ఎత్తుగడలు వేస్తోంది. అందులో భాగంగానే నియోజకవర్గంలో బలమైన నేతల చేరికలపైనే ప్రధానంగా దృష్టిసారించింది. మండలాలవారీగా వివిదపార్టీలకు చెందిన కీలకనేతలను పార్టీలో చేర్చుకోవడంద్వారా ప్రత్యర్దులపై పై'చేయి' సాధించే దిశగా వేస్తున్న అడుగులు పార్టీలో నూతన నోత్సాహాన్ని నింపుతున్నాయి. జన బలంఉన్న నాయకుల చేరికలే లక్ష్యంగా గులాబీదళం చేస్తున్న ప్రయత్నాల పార్టీ బలాన్ని పెంపొందించడమే కాకుండా విజయంపై ఆపార్టీలో నమ్మకాన్ని పెంచుతున్నాయనే చెప్పొచ్చు.

**కారెక్కనున్న కమ్యూనిస్టు సింహం**

భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీకి కొండంత అండగా, ప్రత్యర్దిపార్టీలకు ధీటుగా బలమైన రాజకీయాలు చేస్తూ కమ్యూనిస్టు సింహంగా పేరున్న సిపిఐపార్టీకి చెందిన అగ్రనేత రావులపల్లిరాంప్రసాద్ గులాబీగూటికి చేరేదిశగా వేస్తున్న అడుగులు రాజకీయంగా చర్చకు దారి తీస్తున్నాయి. కమ్యూనిస్టునేతగా పేదలు, అమాయక ఆదివాసీల పక్షాన వారికి అండగా నిలిచే ప్రయత్నంలో మొండిగా రాజకీయాలు చేస్తూ నియోజక వర్గంలోనే సామాన్యులకు బరోసాగా నిలిచిన రావులపల్లి తీసుకున్న ఈ కీలకమైన నిర్ణయం బిఆర్ఎస్‌కు బలాన్ని చేకూర్చగా సిపిఐకి మాత్రం తీరని నష్టమనే చెప్పాలి. గత ఎన్నికల్లో పొత్తు దర్మంలో భాగంగా కాంగ్రెస్ గెలుపులో తనవంతు కృషి చేసిన రాంప్రసాద్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనక రాజకీయకుట్రదారుల 'హస్తం' ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ సిపిఐ పార్టీల మద్య పొత్తు ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలోనే రావులపల్లి సిపిఐని వీడేందుకు తీసుకున్న నిర్ణయం వెనక రాజకీయపరమైన కుట్రకోణం ఉందనేది చర్చనీయాంశగా మారింది.

# ఎన్నికల ప్రచారంలో గల్ఫ్ సంఘాల నాయకులు

### జగిత్యాల జిల్లాలో ఇద్దరు అభ్యర్థులు

### ధర్మపురి,కోరుట్ల నియోజకవర్గాల బరిలో గల్ఫ్ జెఏసి నాయకులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, వారికోసం గల్ఫ్ బోర్డుతో కూడిన సమగ్ర ఎన్నారై పాలసీ తీసుకురావడమే తమ లక్ష్యమని దుబాయి కేంద్రంగా పనిచేసే ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ వ్యవ స్థాపకులు కిరణ్‌కుమార్ పీచర అన్నారు .గల్ఫ్ కార్మికులు గ్రామాల్లో లేరనే సాకుతో వారి పేర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుల నుంచి తొలగిస్తున్నాయని ఈ ఎన్నికల్లో వారికి బుద్ధి చెబుతామని ఆయన అన్నారు. గల్ఫ్‌సంఘాల బలపర్చిన కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్‌రావుకు మద్దతుగా గల్ఫ్ సంఘాల ప్రతినిధుల బృందం శుక్రవారం మల్లా పూర్ మండలం గుండంపల్లిలో నిర్వ హించిన ఎన్నికల ప్రచారంలో కిరణ్ రవిగౌడ్ నుంచి బూత్కూరి కాంత, ఆర్మూర్ నుంచి బూస రాకేష్ యాదవ్, అయిదురుగు గల్ఫ్ జెఏసి గుర్తుతోపోటీలో ఉన్నారని, సిరిసిల్ల నుంచి కృష్ణ, దొనికెని ఇండిపెండెంట్‌గా రంగంలో ఉన్నారని వీరందరినీ గెలిపించాలని భీంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జెఏసి నాయ కులు ,సంగెం మోహన్‌రెడ్డి, రఘు, ఎలిగేటి, గల్ఫ్ రిట నీలు లక్ష్మణ్, సాయిలు, బుచ్చిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల జనరల్ అబ్జర్వర్లను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :*



తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలు-2023 సందర్భంగా జనగామ నియోజకవర్గానికి జనరల్ అబ్జర్వర్లుగా వచ్చిన కె.రాజమణి ఐఏఎస్ ను జనగామ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందచేశారు. అదేవిధంగా జనగామకు పోలీస్ అబ్జర్వర్‌గా వచ్చిన సుజిత్‌కుమార్ ఐపీఎస్‌ను కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారు జిల్లాలో ఎన్నికల నిర్వహణ భద్రతా చర్యలు తదితర అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, వెబ్‌కాస్టింగ్, వీడియో సర్వేలైన్స్ సిస్టమ్‌లను సందర్శించారు. వారి వెంట డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఓ పి.రవీందర్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ విజయంకై
# ఆహర్నిశలు కృషిచేయాలి

**మొదటి పేజి తరువాయి :**



ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సమయం దగ్గర పడుతు న్నందున ప్రతి ఒక్కరు కష్టపడాలన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మండలంలోని ప్రతి గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని ముమ్మరం చేయాల న్నారు. పార్టీనాయకులందరు కలసికట్టుగా పనిచేసి పార్టీని విజయతీ రాలకు చేర్చాలన్నారు. ఈ సమావేశంలో బాధావత్ రామునాయక్, రాజునాయక్, రమేష్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, వీరన్న, నాగిరెడ్డి, వెంకన్న, భద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేషనకు బారీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు

*మంగపేట నవంబర్10, ప్రభాతవార్త*

అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బడే నాగజ్యోతి శుక్రవారం ములుగులో నామినేషన్ వేస్తున్న సందర్భంగా మంగపేట మండలం నుండి పెద్ద ఎత్తున వాహనాల్లో తరలివెళ్ళారు. కమలాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్‌కు అనుకూలంగా నినాధాలు చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు బంధు సభ్యులు పచ్చా శేషగిరిరావు, ఎస్‌కె.ఖుర్బాన్‌అలీ, మండల మహిళా అధ్యక్ష, కార్యదర్శులు గోస్కుల లక్ష్మీ, పంపన పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ అమరవీరుడు 11వ వార్డుకి చెందిన చిర్ర జీవన్‌రెడ్డి తండ్రి గంగారాం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ చెందిన సల్లూరి సాయన్న గౌడ్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, మాజీ మంత్రి జగిత్యాల ఎన్నికల ఇంచార్జ్ రాజేశంగౌడ్.

# నర్సంపేటలో దొంతి గెలుపు ఖాయం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ**




నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త
నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపు నల్లేరు మీద నడకల సులభంగా సునాయసంగా అధిక మెజార్టీతో గెవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి నామినేషన్ వేసిన దొంతిని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజల తలలో నాలుకలా ఉంటూ ప్రజలందరి కష్టాలను తన కష్టాలుగా భావించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మాధవరెడ్డి నేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సునాయసంగా గెలవబోతున్నారని, నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకుడు సాగునీరు పేరిట కమీషన్ల కక్కుర్తితో పేపర్ ప్రకటన ఫోజులు తప్ప చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందించలేదని నిలువ నీడలేదని పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేని అసమర్థుడని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాభోతుందని కేసిఆర్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటును అడ్డుకోలేరని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు ప్రజలందరికి చేరుతాయని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అసెంబ్లీకి పంపాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ కుల పార్టీ నాయకుల కాలం చెల్లియిపోయింది

**- బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్‌కుమార్**



నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త
బిఎస్పి అధికారంలోకి వస్తే అగ్రవర్ణ కుల పార్టీల నాయకులు కాలం చెల్లిపోతుందని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ అన్నారు. శుక్రవారం నర్సంపేటలో బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భారీగా ర్యాలీతో నామినేషన్ వేశారు. బతుకమ్మ, బోనాలతో, కోలాటాలతో, బహుజన డబ్బు కళాకారులు, పట్టణంలో ర్యాలీ తీసి బీసీ, ఎస్సీ, ఎస్టీల ఐక్యత చాటారు. ఈ సందర్భంగా డాక్టర్ మదన్‌కుమార్ మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన బహుజనులను,, మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న కాలంలో అగ్రకుల పార్టీలకు చరమగీతం పాడే రోజులు వచ్చాయని హెచ్చరించారు. 30 సంవత్సరాలుగా రెడ్లకు ఓటేస్తున్న మనమందరం ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ముదిరాజ్ సమాజిక వర్గానికి చెందిన నాకు ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. బీఎస్పీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సెంటర్‌కు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి డివిజన్ అధ్యక్షుడు బుర్రి సాగర్, మాసాని రమేష్, స్వప్నయాదవ్, గజ్జి దయాకర్, ఒంటేరు రాములు, ప్రసంగి, శ్రీకాంత్, బహుజన విద్యార్థి వాలంటరి ఫోర్స్ సభ్యులు, కోలాటం బృందాలు డబ్బు కళాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్డు అదుపు లేని మద్యం దందా..!

**-అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్న కాటాపురం వైన్స్ -మందుబాబుల జేబులు గుల్ల అవుతున్న వైనం -నెల నెల మామూళ్ళు ముడుతుంటే ఎక్సైజ్ అధికారులకు నిర్లక్ష్యమే -మండలం దాటి వేరే మండలంలో జోరుగా మద్యం రవాణా -మూడు పువ్వులు, ఆరు కాయలుగా మద్యం వ్యాపారం -ఎక్సైజ్ పెద్ద సారే మా చేతిలో ఉండే -జిల్లా అధికారులు మీరేం చేస్తారు ..**

మేడారం, ప్రభాతవార్త :
మద్యం అమ్మకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. రెండేండ్లుగా ఇదే వ్యాపారాన్ని సాగిస్తూ దందాగా మారిందంటున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న నిర్వాహకులుగా అవతారం ఎత్తారు. ఈ వైన్స్ తప్ప మిగతా ఏరియాలు మండలంలోని వైన్ షాపులన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు చేస్తున్నారు. యజమాని ఎక్కడో ఉండడం కౌంటర్ నడిపే గుమాస్తాలతో రిమోట్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా కాటాపురంకు చెందిన కొందరు వ్యక్తులు కూడా మద్యం అమ్మకాలకు మద్దతు తెలుపుతూ యజమానితో చెట్టాపట్టాలుగా ఉంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. నవంబర్‌తో వీళ్ళ అమ్మకాలు ఆగిపోతాయి. డిశంబర్‌తో కొత్తవాళ్ళకు వస్తాయి. అందుకే ఈ నెలలో అమ్మకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందంటున్నారు. బీసీయం లోడ్‌తో వస్తే కొద్దిగా మాత్రమే సరుకులు దింపడం, ఆ వాహనాన్ని నేరుగా అవతలి మండలానికి పంపించడం పరిపాటిగా మారింది.

**-మండలం దాటుతున్న మద్యం అమ్మకాల రవాణా**

మద్యం అక్రమ రవాణా మండలం దాటుతుందనే సర్వత్రా ఆరోపిస్తున్నారు. ఈ మద్యం షాపుకు వచ్చిన మద్యాన్ని అదే వాహనంలో ఈ షాపు పరిధిలో కాకుండా పక్క మండలం అయిన మంగపేట వ్యాప్తంగా అమ్మకాలు చేస్తున్నారు. కోమటిపెల్లి, రాజుపేట, చుంచుపేట మరికొన్ని గ్రామాలకు అమ్మకాలు సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగపేట మండలంలో ఐదు సంవత్సరాల కాలంగా మద్యం అమ్మకాలను సుప్రీం కోర్టు నిషేధించింది. తుడుందెబ్బ పిటీషన్ మేరకు మద్యం షాపులను ఏర్పాటు చేయలేదు. కాటాపురం వైన్ షాపు యజమాని ఇదే అదునుగా భావించి రాత్రి సమయంలో వాహనంలో తరలిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు ఈ విషయం తెలిసినప్పటికి చూసి చూడనట్లు చేస్తున్నారు. మండల కేంద్రంలోని పోలీసులు అడేబాటలో నడుస్తూ అధిక ధరలకు అమ్ముతున్నా పట్టించుకోవడం లేదు. కానీ బెల్టుషాపు అమ్మకాలపై దృష్టి పెట్టడం, అమ్మవద్దని హెచ్చరించడం ఏ మాత్రం సమంజసంగా లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. పేదవాళ్ళు నడుపుతున్న షాపులపై అమ్మవద్దని కన్నెర్ర చేస్తున్నారు. అదే వైన్‌షాపు యజమాని అధిక ధరలకు అమ్మితే ఎందుకు పట్టుకోరని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో.ఆప్షన్‌మెంబర్‌లు, మిగతా ప్రజాప్రతినిధులు పోలీసు అధికారులను ప్రశ్నిస్తున్నారు. మద్యం వ్యాపారం అధిక ధరలకు అమ్మడంతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. ఇప్పటికైనా ఈ వైన్స్ అధిక ధరలకు అమ్మడంపై దృష్టి పెట్టి నియంత్రించాలని కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

# గుడుంబ సహా నల్లబెల్లం పట్టివేత

**ఇద్దరిపై కేసు నమోదు**



గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త
మండలంలోని ఎర్రకుంటతండాలో శుక్రవారం ఇద్దరు వ్యక్తులు ఓ స్కూటీపై తరలిస్తున్న నల్లబెల్లం, గుడుంబా పట్టుకున్నట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎర్రకుంటతండాలో గుడుంబా దాడులు నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా స్కూటీపై ఇద్దరు అన్నదమ్ములు అక్రమంగా తరలిస్తున్న క్వింటా నల్లబెల్లం, 20 లీటర్ల గుడుంబాను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటిని రవాణా చేస్తున్న ఎర్రకుంటతండాకు చెందిన బోడ సురేష్, బోడ నరేష్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుకున్న స్కూటీ, బెల్లం, గుడుంబాను ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ హనుమంతరావు, హెచ్‌సి బుచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఆర్థికసాయం అందచేసిన ప్రొ.గాదె సమ్మయ్య



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 10 ప్రభాతవార్త :
ప్రైవేటు ఫార్మసీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న తల్లి లేని, పక్షవాతంతో బాధపడుతున్న తండ్రి, తనపై ఆధారపడిన ఉన్న చెల్లి, తమ్ముడు ఉన్న ఒక పేద విద్యార్థినికి భార్గవి అమె బుక్స్‌కు ఇతర ఖర్చులకు గాను ప్రైవేటు హాస్టల్‌లో నెలకు రూ.3500 చొప్పున మెస్ బిల్ పేమెంట్‌గాను మొత్తం రూ.40వేలు తన గురువు అయినటువంటి ప్రొ.మంద సారంగపాణి స్ఫూర్తితో ఆయన చేతుల మీదుగా గురువు యొక్క జన్మదినం సందర్భంగా ప్రొ.గాదె సమ్మయ్య చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొ.జనపరెడ్డి కృష్ణవేణీ, డాక్టర్ నాగ రాజు, కాంట్రాక్టు లెక్చరర్స్, స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్లకొండలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం

పర్వతగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త
పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలోని దళిత కాలనీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం శుక్రవారం ఇంటింటా ప్రచారం చేస్తూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, మండల సీనియర్ నాయకులు జంగిలి బాబు, మాజీ సర్పంచ్ బొట్ల కిట్టయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జేడి గట్టయ్య, చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ దామర ఆగయ్య, కందికట్ల ప్రవీణ్, రాపాక ప్రభాకర్, నాగుల బాబు, పిసరి వెంకటస్వామి, తంగరాజు, బొట్ల భాస్కర్, పసుల శ్రీనివాస్, భోగి సాయిబాబు, పంజా వీరస్వామి, నూనె రాజు, గౌరారపు ఏకాంబరం, మునిగ కుమారస్వామి, చేదురి సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, దళిత ఉపకులాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అదుపు తప్పి కారు బోల్తా..

**-మహదేవపూర్ రైతు బంధు సమితి అధ్యక్షుడు మృతి**

**-శోఖ సముద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**





**కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త**

కుమారుడి వివాహ మహోత్సవ తేదీని ఖారారు చేసుకుని వస్తూ తిరిగిరాని లోకానికి వెళ్లిన సంటటన కాటారం మండలంలోని కమలాపూర్ క్రాస్ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి తన కుమారిడి వివాహ తేదీని ఖరారు చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్రంలోని గుంటూరుకి వెళ్లి వస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారు జామున భూపాలపల్లి జిల్లా కేంద్ర పరిధిలోని కమలాపూర్ క్రాస్ దాటగానే ఒక్కసారిగా అదుపుతప్పగా వెనుక సీట్లో కూర్చున్న లక్ష్మారెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసు కున్న మంథని బీఆర్ఎస్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు బాధిత కుటుంబాన్ని పరామర్శించి మహదేవపూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న లక్ష్మారెడ్డి మృతిచెందడం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని కన్నీరు పెట్టుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు జక్కు రాకేష్, పలిమెల మండల బిఆఆర్ఎస్ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, మహదేవపూర్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్‌లు ఉన్నారు.

# శ్రీనివాసరావు మృతికి కారకుడికి అరెస్ట్..

**చిట్యాల, నవంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కొంక శ్రీనివాసరావు(48) మృతికి కారకుడైన కోటపాటి సాంభశివరావును శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ వేణుచందర్ తెలిపారు. సిఐ తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి. గ్రామానికి చెందిన మృతుడు కొంక శ్రీనివాస రావు ఈనెల 4న తన చేను వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. రెండు రోజులుగా మృతుడి కుటుంబ సభ్యులు శ్రీనివాస రావు ఆచూకీ కోసం గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదనీ, ఈక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీనివాస రావు కనబడుటలేదని ఈనెల 6న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అయితే అదే గ్రామానికి చెందిన కోటపాటి సాంభశివరావు తన పంట పొలానికి అడవి పందుల రక్షణ కోసం బైండింగ్ వైర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాలు చేసినట్లు చెప్పారు. బహిర్భుమికి వెళ్లిన కింక శ్రీనివాస రావు బైండింగ్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. శ్రీనివాసరావు మృతదేహన్ని గమనించిన సాంభశివరావు కేసు నుండి తప్పించుకోవడానికి మృతదేహన్ని అదే గ్రామానికి చెందిన మన్నెం సీతయ్య అనే రైతు పత్తి చేనుకు తరలించి సమాచారాన్ని దాచినట్లు పేర్కొన్నారు. సిఐ వేణుచందర్ మాట్లాడుతూ..రైతులు తమ పంట పోలాలను రక్షించుకోవడానికి విద్యుత్ వైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చట్ట వ్యతిరేఖమైన కార్యకలాపాలకు పూనుకుంటే ఎంటి వారైనా సరే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. దర్యాప్తులో భాగంగా సాంభశివరావు పంట పోలంలో బైండింగ్



వైర్‌ను, శ్రీనివాసరావు చెప్పులు, బహిర్భుమికి తీసుకెళ్లిన బకెట్‌ను కనుగొని ఆరా తీయగా సాంభశివరావు తాను చేసిన నేరాన్ని అంగీకరించినట్లు చెప్పారు. సాంభశివరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ వేణుచందర్, ఎస్ఐ రమేష్ దర్యాప్తులో సహకరించిన హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్ రంజిత్ ఉన్నారు.

# ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-గ్రామాల్లో ఎన్నికల అవగాహనపై సదస్సు**

**మల్హర్‌రావు, నవంబర్ 10, ప్రభాతవార్త**

ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని నాచారం, అన్సాన్‌పల్లి గ్రామాలలో ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలు



తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకూడదని, ఇలాంటి గొడవలు చేయకుండా శాంతిభద్రతలకు భంగం కల్గకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఏదైనా గొడవలు జరిగినట్లయితే పోలీసులు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్‌కు తక్షణమే చట్టబద్ధత కల్పించాలి

**-దివ్యాంగుల సమితి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్**

**-విశ్వరూప మహసభను జయప్రదం చేయాలని పిలుపు**

**మల్హర్‌రావు, నవంబర్ 10, ప్రభాతవార్త**

ఎస్సీ రిజర్వేషన్‌కు తక్షణమే చట్ట బద్ధత కల్పించాలని దివ్యాంగుల సమితి జిల్లా అధ్య క్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. ఈమేరకు జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఛలో హైదరాబాద్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు తక్షణమే చట్టం కల్పించాలని కోరారు. విశ్వరూప మహసభను జయప్రదం చేయవలసిందిగా జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తాడిచర్లలో కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు సంబంధించిన వివిధ డిమాండలతో కూడిన సమస్యల గూర్చి వారు వివరించారు. ఈకార్యక్రమంలో దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు కనివేణి లక్ష్మణ్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.




# కాటారం వార్త

## పార్లమెంట్‌లో సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి

**-బీసీ సిఎం ప్రకటన పట్ల ప్రధాని మెడీకి కృతజ్ఞతలు**

**-జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య**



**మల్హర్‌రావు, నవంబర్ 10, ప్రభాతవార్త**

వచ్చే పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సమ్మయ్య కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భాజాపా తరపున బీసీ సిఎం ప్రకటన ప్రధాని మెడీ చేయడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అనుపెద్ది రాంబాబు, డెంచనాల తిరుపతి, చల్ల కుమారస్వామి, కోట సురేష్ గౌడ్, కోడాలి బాపు, సమ్మయ్య, డబ్బేంకి మొండయ్య, చంద్రచారి, సంపత్, రాజమౌళి, రాజు, శ్రీనివాస్ చారి, కేశవ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న శ్రీధర్‌బాబు




**కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో గాలి సత్యం కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, గాలి సడువలి, జియ్యారి మల్లయ్య, బల్ల సమ్మయ్య, గంట దేవాదాస్, గోమాసె సచిన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్ నామినేషన్‌లో పాల్గొన్న చల్ల నారాయణ రెడ్డి

**కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త**

బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమంలో మంథని బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా నారాయణ రెడ్డి ప్రవీణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.






# కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట అభ్యర్థి నాగరాజుకు న్యాయవాదుల మద్దతు

**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**
బిఆర్ఎస్ దుష్టపాలన అంతం కోసం బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.ఆర్.నాగరాజుకు వరంగల్ న్యాయవాదులు మద్దతు పలికారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రం బాలసముద్రం సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన ఆత్మీయ మద్దతుకు హాజరైన న్యాయవాదులు నాగరాజుకు మద్దతు పలికి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అభ్యర్థి కేఆర్‌నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావ్యతిరేక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సబ్బండ వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పేదల కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీ న్యాయం కోసం పోరాడే న్యాయవాదులు నాకు మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమైందని కాంగ్రెస్ పాలనకు తోడు చట్టం, న్యాయం, రాజ్యాంగం తెలిసిన నేను ప్రత్యేక విజన్‌తో వర్ధన్నపేటలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో నిరంకుశ, నియంతృత్వ కేసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అణిచివేతకు, వివక్షతకు గురయ్యారని అన్నారు. న్యాయవాది గునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ధనాన్ని కేసిఆర్ కుటుంబ సభ్యులు దోపిడి చేసి ప్రజల నెత్తిపై లక్షల కోట్ల రూపాయల భారం మోపారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ నాయకులు గునిగంటి శ్రీనివాస్, దుగ్గి అచ్యుత్‌కుమార్, పిల్లి కార్తిక్, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దయ్యాల సుధాకర్, గీత కార్పొరేషన్, మాజీ డైరెక్టర్ చిర్ర సాంబశివరావుగౌడ్, న్యాయవాదులు సాయిని నరేందర్, రమేష్, చింత నిఖిల్‌కుమార్, విక్రమ్‌గౌడ్ న్యాయవాదులు ప్రవళిక, స్రవంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు డ్రైవర్స్‌ను ఆదుకోవాలి



**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 10 ప్రభాతవార్త :**
ప్రైవేటు డ్రైవర్‌ను ఆదుకునే విధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు విజ్ఞప్తిచేశారు. ఆటోడ్రైవర్‌స క్యాబ్ డ్రైవర్సు, లారీ డ్రైవర్స్, ట్రక్, బస్ డ్రైవర్లను ఆదుకునేవిధంగా కార్పో రేషన్ ఏర్పాటు చేయడంతోపాటు వాహన బీమా ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలతోపాటు సొంత వాహనదారులకు పన్నుల మినహా యింపు ఇచ్చేవిధంగా మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాహన మిత్ర పథకం ద్వారా ప్రతీ సంవత్సరం పదివేల రూపాయలు అందిస్తున్నట్లుగానే తెలంగాణలో కూడా ప్రైవేటు డ్రైవర్లకు ప్రభుత్వం ఆర్థికసహకారంతోపాటు కార్పోరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా రుణాలు కూడా అందించాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రైవేటు డ్రైవర్లు పేదరికంలో ఉండటమే కాకుండా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు కాబట్టి వారిని ఆదుకునే విధంగా పార్టీలు, మేనిఫెస్టోలు, హామీలు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పవన్, రవి, నరేందర్ పాల్గొన్నారు.

## గొప్ప దార్శనికుడు మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్



**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 10 ప్రభాతవార్త :**
గొప్ప దార్శనికుడు మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ మౌలానా ఆజాద్ సెంటర్ ఫర్ మైనార్టీస్ ఎంపవర్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ కనీజ్ ఫాతిమా అధ్యక్షతన, సెల్‌లో విద్యావేత్త, స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలా ఆజాద్ ముందస్తు జయంతి సంబరాలలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ లాంటి జాతీయ సంస్థల స్థాపన ఆయన చలువేనన్నారు. విద్యా, వ్యాప్తి ద్వారా సమాజం చైతన్యం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. దేశంలోని అక్షరాస్యత శాతం పెరగాలని, ఆజాద్‌కంటే ముందుగా విద్య, ఆవశ్యకతను గుర్తుచేసిన పూలే దంపతులను గుర్తుచేశారు. ప్రతీ ఒక్కరు విద్య ఒక హక్కుగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీ, బోధనా బోధనేత సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటా బిఆర్ఎస్ ప్రచారం



**రాయపర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త**
పాలకుర్తి నియోజకవర్గ బారాస ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ శుక్రవారం మండలంలోని మైబూబ్‌నగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గాదె హేమలత రవీందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ఇంచార్జి జిల్లా నాయకురాలు కంచనపల్లి వనజారాణి, ఎంపిటిసి చినెక్కొండ రజిత వీరస్వామి, ఉపసర్పంచ్ లక్కం సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుమార్, వార్డు మెంబర్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్లు

**-61 నామినేషన్లు దాఖలు**
**-హోరెత్తనున్న ప్రచారం**
**-13న పరిశీలన,15న అభ్యర్థుల జాబితా విడుదల**



**(పరకాల-ప్రభాతవార్త)**
సార్వత్రిక ఎన్నికల సమరంలో మొదటి ఘట్టం శుక్రవారంతో ముగిసింది.పరకాల శాసనసభ స్థానానికి అభ్యర్థులు 61 నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.13న పరిశీలన,15వరకు ఉపసంహారణ అవకాశం,అభ్యర్థుల జాబితా విడుదల కానుంది.ఇప్పటికే ప్రదాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తుండగా శనివారం నుంచి హోరెత్తించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 3న విడుదలైంది.ఆ రోజు నుంచే నామినేసన్ దాఖలాలకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రణాళికలను రూపొందించింది.ఇప్పటివరకు 41 అభ్యర్థులు పరకాల శాసనసభ నియోజకవర్గానికి 61 నామినేషన్లు వేశారు.ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో మూడు పార్టీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి బరిలోకి దిగారు.అభ్యర్థులను ప్రకటించటంతో భారీ జనసమీకరణ చేసి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు క్షేత్రస్థాయిలో వారిని కలిసి ఓటర్లకు గాలం వేసే పనిలో పడ్డారు.ఈ సారి అధినేతలు పోలింగ్‌కు సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ప్రదానంగా ఆయా పార్టీలలు బూత్ ఏజెంట్ల విసయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పోలింగ్ రోజు ఓట్లను జాగ్రత్తగా పార్టీకి పడేలా వ్యూహాలు రచిస్తున్నారు.ఈ క్రమంలో అభ్యర్థులు ఎత్తుకుపై ఎత్తులు వేస్తూ ప్రచార కార్యక్రమాలు,పక్క పార్టీల నేతలతో చర్చలు,సామాజిక వర్గాల ప్రతినిధులు, నాయకులతో రాత్రి సమయాల్లో రహస్యంగా కలుస్తూ భవిష్యత్‌లో పార్టీ అధికారంలోకి వస్తే పదవుల్లో భరోసాను కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

## కండకావరంతో రేవంత్‌రెడ్డి దళితులపై దౌర్జన్యానికి దిగుతున్నాడు

**రాయపర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త**



కండకావరంతో రేవంత్‌రెడ్డి దళితులపై దౌర్జన్యానికి దిగుతున్నాడని ఇక తానే సీఎంనని అయినట్టు పగటి కలలు కంటున్నాడని రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సి ంహనాయక్ అన్నారు. శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ కళ్ళు నెత్తికెక్కి అధికార పిచ్చి తలకెక్కి తిక్క తిక్కగా ప్రవర్తిస్తున్నాడన్నారు. నిన్న పాలకుర్తిలో జరిగిన సభలో దళితులపై కాలు చేసుకున్నాడన్నారు. రేవంత్ మాట్లాడుతుండగా కొందరు దళితులు కేసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చెప్పడానికి ప్రయత్నిస్తే కసురుకున్నాడన్నారు. ఇవే విషయాలు ఆయనకు చెప్పడానికి ప్రయత్నిస్తే కసురుకున్నాడు. ఇవే విషయాలు ఆయనకు చెప్పడానికి వెళితే బూటు కాలుతో తన్నాడు. ఇది రేవంత్‌రెడ్డి స్వరూపమన్నారు. రేవంత్‌రెడ్డి నియంతృత్వ పోకడలకు నిదర్శనం ఇవాళ కార్యకర్తలను తన్నినోడు రేపు ప్రజలను తన్నడా అన్నారు. జవాబు చెప్పే ఓపిక లేనోడు జనంకి ప్రతినిధిగా పనిచేయగలడా అన్నారు. కాంగ్రెస్ వస్తే ఏమవుతుందో రేవంత్ ముందే ప్రజలకు అర్థం చేశాడన్నారు. మళ్లి కష్టాలు కారు చీకట్లు ప్రజలు కావాలని కోరుకోవడం లేదన్నారు. పాలకుర్తిలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడ కాంగ్రెస్ గెలవదన్నారు. మళ్లి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**రాయపర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వార్డు మెంబర్ వశపాక కోమల, ముదిరాజ్ సంఘం కార్యదర్శి సుంకరబోయిన ఎల్లేషన బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జినుగు రత్నాకర్‌రెడ్డి, ముద్రబోయి వెంకటేశ్వర్లు, సరికొండ కృష్ణారెడ్డి, గజవెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సౌత్‌జోన్ బాస్కెట్ బాల్ ఇంటర్ యూనివర్శిటీ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 10 ప్రభాతవార్త :**
కేరళ రాష్ట్రం తిరువనంతపురం, యూనివర్శిటీ ఆఫ్ కేరళలో ఈనెల 13నుంచి 18వ తేదీవరకు జరుగు బాస్కెట్ బాల్(పురుషుల) సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. వీరిలో విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి కె.యశ్వంత్, మహబూబాబాద్ ఎన్ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీ నుంచి



ఎం.తరుణ్, టి.కన్నారావు, ఎస్.సందీప్, కె.సాయితేజ, వరంగల్ లాల్ బహదూర్ కాలేజి నుంచి ఎం.దిలీప్, టి.విశ్వనాథ్, ఖమ్మం కవితా డిగ్రీ కాలేజీ నుంచి బి.విశాల్, హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజినుంచి మహమద్ మోహినుద్దీన్, హన్మకొండ కేయూ డిగ్రీ కాలేజినుంచి షైక్ ముజామిల్, వరంగల్‌కిట్‌స కళాశాల నుంచి జె.అభిషేక్ వీరికి బొల్లికుంట వాగ్దేవి వ్యాయామ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.దేవేందర్ మేనేజర్‌గా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, బాస్కెట్ బాల్ టీంను అభినందించారు.

# కమ్యూనిస్టు విప్లవోద్యమ అమరులందరిని స్మరించుకుందాం

**నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**

భూమి కోసం భుక్తి కోసం ఎన్నో కమ్యూనిస్టు విప్లవోద్యమాల్లో పాల్గొని తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులందరిని స్మరించుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈర్లపైడి అన్నారు. శుక్రవారం మండలంలోని భోజ్యానాయక్‌తండా గ్రామంలో గ్రామ నాయకులు అజ్మీర శివరాం అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య, చంద్ర పుల్లారెడ్డి, ఎత్తిపట్టిన ప్రజా ఉద్యమాల విప్లవోద్యమాల ప్రజాప్రతిఘటన ఉద్యమాల పతకాన్ని ఎత్తి పడదాం విప్లవ సాధన కొరకు 1946 జులై 4 నుండి 1951 అక్టోబర్ వరకు సాగిన వీరోచిత తెలంగాణ విప్లవ పోరాట బాటన పీడిత వర్గాలను చేయడానికి కమ్యూనిస్టు విప్లవకారుల శ్రేణులందరము ఐక్యంగా సాగుదామన్నారు. 1920లో తొలి కమ్యూనిస్టు యోధులు అమరనాయకులు అందరు ఎత్తిపట్టిన అరుణ పతాకాన్ని చేబుని నూతన ప్రాస్వామిక విప్లవ సాధన కొరకు భారతదేశం యొక్క ఔనత్యాన్ని నిలబెట్టడం కొరకు పురోగమున వైపు సాగిపోవుట కొరకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఐక్యం చేద్దామని వివిధ వర్గాలను ప్రజా సమూహాలను ఐక్య పోరాట మార్గంలో నడిపించడానికి కమ్యూనిస్టు విప్లవకారులు అందరము సంఘటితంగా సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు అజ్మీర పూల్‌సింగ్, సూరన్న, మంగీలాల్, రాజేందర్, తిరుపతి, వీరన్న, శేఖర్, మోతీలాల్, సదర్‌లాల్, వీరు, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి

**చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**

చదువుల్లో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖాధికారిని రత్నమాల అన్నారు. చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రైమరి, అప్పర్ ప్రైమరి లెవల్ ఫిజికల్ సైన్స్ టూర్ కాంప్లెక్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంఇవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ ఉంటుందన్నారు. వారిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు నిరంతరం వారిని పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరుకావాలన్నారు. అలాగే హాజరుశాతం పెంచుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే కాంప్లెక్స్ సమావేశంలో రిసోర్స్ పర్సన్లు బాలాజీరావు, జోగయ్య, సుధాకర్‌రెడ్డి, అజామ్‌లు సమావేశాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాపమ్మ, ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, సురేందర్, విజేందర్, కుమారి, మాధవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా మోడెం ఎల్లాగౌడ్ నియామకం



**ఖానాపురం, నవంబర్ 10, ప్రభాతవార్త**

ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మోడెం ఎల్లాగౌడ్‌ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియామిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ దీవేది ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మోడెం ఎల్లాగౌడ్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కష్టపడ్డ ప్రతి వ్యక్తిని ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న నాలాంటి యువకులను గుర్తించి స్టేట్ జనరల్ సెక్రెటరీగా నియమించడం నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. నేను కలలో కూడా ఊహించుకోలేదని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నా నని ఆనందం వ్యక్తం చేశారు. నాపై నమ్మకం ఉంచి ఈ గొప్ప బాధ్యతను ఇచ్చినందుకు ధన్య వాదాలు తెలియజేశారు. నర్సంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసే వరకు క్రమశిక్షణతో బాధ్యతతో కష్టపడతానని వాగ్దానం చేశాడు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, ఖానాపూర్ మండల అధ్యక్షులు హరిబాబు, ఖానాపురం మండలం ప్రధాన కార్యదర్శి పొదుపుగంటి మధు, బుధరావుపేట ఎంపిటీసీ 1 బిక్కి లింగమ్మ మురళీ, బుధరావుపేట సమన్వయ కమిటీ అధ్యక్షులు పల్స రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు లాల్ సాహెబ్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్స ప్రశాంత్, సీనియర్ నాయకులు ఖాదర్ పాషా, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేసీఆర్ గ్యారంటీ మన నర్సంపేటకు పెద్దే గ్యారంటీ



**నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణకు కేసీఆర్ గ్యారంటీ మన నర్సంపేటకు పెద్దే గ్యారంటీ అని పట్టణంలోని 10వ వార్డులో ముమ్మరంగా ప్రచారాన్ని కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ నిర్వహించారు. బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పలు విద్య సంస్థల యాజమాన్యంతో పాటు వర్క్‌షాప్ వెజర్స్ వాణిజ్య సంస్థల ప్రతినిధుల వద్దకు వెళ్లి పెద్ది సుదర్శన్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటు అడిగిన నాగిశెట్టి పద్మ ప్రసాద్ గులాబీ దళం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శేర్ల శ్రీనివాస్, నాడెం సాంబయ్య, దోనాల రవి, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, పస్తం రాము, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, మానగాని సాంబయ్య, శ్రీరామోజు రాము, అరెపెల్లి కిరణ్, కదారి నగేష్, మద్దెల చందు, శీలం రమేష్, శీలం శ్రీనివాష్, మద్దెల నాగచైతన్య, శీలం ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 20వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం కార్యక్రమం

**నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని 20వ వార్డులో వార్డు అధ్యక్షులు రావుల ఉమారాణ సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల ఉమారాణి సతీష్ మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపుకై మనమందరం కృషి చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఓటు వేయాలని నియోజకవర్గంలోని ఉన్నటువంటి వనరులు వసతులు వసతుల మీద సుదర్శన్ రెడికి అవగాహన ఉన్నటువంటి నాయకుడు,కావున కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ బండి రమేష్, పెండ్యాల రమేష్, నల్ల మల్లారెడ్డి, చిప్పా శ్రావణ్, రావుల రవికుమార్, రావుల చందు, టింగిల్బార్ విజయ్, అంకాల శ్రీధర్, మధురి విటల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## నామినేషన్ దాఖలు చేసిన గుండాల మధన్‌కుమార్




**నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**

బిఎస్‌పి పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గుండాల మదన్‌కుమార్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి స్థానిక ఆర్డీవో కార్యాలయానికి పోయి నామినేషన్ పత్రాలు అందజేశారు. అదేవిధంగా నామినేషన్ల గడువు చివరి రోజు అయినందున మరికొంత మంది ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.

## బాల్యవివాహాలపై అవగాహన



**దుగ్గొండి, నవంబర్ 10,ప్రభాతవార్త**

చిన్న పిల్లలకు బాల్యవివాహాలు చేస్తే అనారోగ్య భారిన పడుతారని సఖీ కేంద్రం సోషల్ వర్కర్ నిర్మలదేవి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, బందంపల్లి, కేశవపురం గ్రామాల్లో శుక్రవారం సఖీ కేంద్రం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు హింసలకు గురవుతున్నారన్నారు. అనంతరం సఖీ సేవలపై అవగాహన కల్పించారు. మహిళా రక్షణ చట్టాలపై మివరించారు. మహిళలో ఆపదలో ఉన్నప్పుడు 181కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధా, అంగన్‌వాడి టీచర్ వసంత, ఉమాదేవి, విమలమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అమృతండాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని అమృతండా గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ నర్సింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత భలోపేతం చేస్తామన్నారు. ఇందుకు కార్యకర్తలు నాయకులు, ఐక్యతను చాటుకోవాలన్నారు. ఆ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి, సదయ్య, శంకర్, ఉపసర్పంచ్ వీరాసింగ్, హర్యానాయక్, రాజు, పంతులు, బీమ్లా తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# జన ప్రభంజనం నడుమ నాగజ్యోతి నామినేషన్

**గులాబీ మయమైన ములుగు జిల్లా కేంద్రం**
**వేలాది మంది తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు**
**నా బలం, బలగం అంతా ములుగు జిల్లా ప్రజలే**
**మీ ఇంటి పేదింటి ఆడబిడ్డను ఆదరించి గెలిపించండి**
**ములుగు నియోజకవర్గం మరింత అభివృద్ధే నా ధ్యేయం**
**తండ్రి ప్రభాకర్, సిఎం కేసిఆర్ ఆశీస్సులు నాకున్నాయి**
**ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**





**ములుగు, నవంబర్ 10, ప్రభాతవార్త :** నా బలం, బలగం అంతా ములుగు నియోజకవర్గ ప్రజలేనని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీటీసీ భవానితో కలిసి శుక్రవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ముందుగా గట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ వేసిన తరువాత, మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. నామినేషన్ వేస్తున్న సందర్భంలో నియోజకవర్గ నలుమూలల నుండి పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావడంతో జిల్లా కేంద్రం కిక్కిరిసి పోయింది. ఎటు చూసినా బిఆర్ఎస్ కార్యకర్తలతో ములుగులో సందడి వాతావరణం నెలకొంది. నామినేషన్ వేసిన అనంతరం అక్కడి నుండి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డిల ఆధ్వర్యంలో వేలాది మందితో కలిసి ములుగు బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ తాను పేదింటి బిడ్డనని, తాను గెలిస్తే ములుగును మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. తన తండ్రి ప్రభాకర్, తండ్రి సమానులైన సిఎం కేసిఆర్ ఆశీస్సులు ఎల్లవేళలా తనకు ఉంటాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే సీతక్కకు పది సంవత్సరాలు అధికారం ఇచ్చినా ములుగుకు చేసిందేమీ లేదని, మరోసారి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తన తండ్రిదండ్రులు ఉద్యమంలో పేదల కోసం ప్రాణాలర్పించారని, తనకు ఎలాంటి ఆస్తులు లేవని, కనీసం ఉండటానికి సరైన ఇల్లు సైతం లేదని బావోద్వేనికి గురయ్యారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, తనకు ఎలాంటి ఎజెండా లేదని, నియోజకవర్గంను అభివృద్ధి చేయడమే ప్రధాన ఎజెండా అని అన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ములుగు నియోజకవ వర్గం అభివృద్ధి కోసం కేసిఆర్ వదిలిన బాణమే బడే నాగజ్యోతని తెలిపారు. కేసిఆర్ ఎక్కడ ఉన్న ఆయన మనసు ములుగు అభివృద్ధిపైనే ఉంటుందని, అదే మనసుతో ములుగును జిల్లాగా ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారని పేర్కొన్నారు. తాము ఢిల్లీ నుండి రాలేదని, ఇక్కడి బిడ్డలమేనని, నోటుకు ఓటు కేసులో జైలుకు వెళ్లి నీతులు వల్లించడం రేవంత్‌కే చెల్లుతుందని తెలిపారు. చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు కేసిఆర్ అని అన్నారు. గిరిజనుల సంక్షేమం సిఎం కేసిఆర్ అనునిత్యం కృషిచేస్తున్నారని, తండాలను, గూడాలను గ్రామపంచాయతీలు గా చేశారని, 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంచారని, పోడు భూములకు పట్టాలందించారని, మారుమూల ప్రాంతాలకు బీటీ రోడ్డు వేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదేనని ఆమె వివరించారు. కాంగ్రేస్ పార్టీ ములుగులో ఏం అభివృద్ధి చేసిందే తెలిపి, బహిరంగ చర్చకు వచ్చే ధైర్యం ఉందా అని సవాలు విసిరారు. వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి ప్రధాత కేసిఆర్ ముఖ్యమంత్రి గా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీలు మెట్టు శ్రీను, సాంబారి సమ్మారావు, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, వాణిశ్రీ, బిఆర్ఎస్ నాయకులు బాదం ప్రవీణ్, లింగాల రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని కళలను వెలికి తీసేందుకే కళాఉత్సవం

**కళలతో మానసిక ప్రశాంతత పెరుగుతుంది**
**విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**
**సమగ్రశిక్షా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి**



**ములుగు, నవంబర్ 10, ప్రభాతవార్త :** విదా ్యర్థుల్లో దాగి ఉన్న కళలను వెలికి తీసి ప్రోత్సహించేందుకే కళా ఉత్సవం ఏర్పాటు చేసినట్లు క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో కళా ఉత్సవం జిల్లా స్థాయి పోటీలు రెండవ రోజు నిర్వాహణలో భాగంగా ఆయన మాట్లాడుతూ కళలు మానసిక ప్రశాంతతకు, ఆత్మస్థైర్యం పెంపొందించుకోవడంలో తోడ్పడుతాయని, విద్యార్థులకు భావ స్వేచ్ఛను, సృజనాత్మకతను పెంచుతాయని అన్నారు. విద్యార్థులు కళలలో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని తెలిపారు. రెండవ రోజు కళా ఉత్సవంలో 2 డి పేయింటింగ్, ఏకపాత్రాభినయం, భారతీయ బొమ్మలు, ఆటలుఅనే అంశాల మీద పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు భారతీయ ఆట బొమ్మలు విభాగంలో జడ్పీహెచ్ఎస్ మంగపేటకు చెందిన యువన్, జడ్పీహెచ్ఎస్ గోవిందరావుపేటకు చెందిన కె. లహరి, ఏకపాత్రాభినయంలో జడ్పీహెచ్ఎస్ తిమ్మంపేటకు చెందిన కె. సింధూ, జవహర్ నగర్ మాడల్ స్కూల్‌కు చెందిన బి. రోహిత్, 2 డి పేయింటింగ్ విభాగంలో ఈ. విశ్వమని జడ్పీహెచ్స్ చల్వాయికి భాలికల విభాగంలో వైశాలి, జడ్పీహెచ్ఎస్ చల్వాయి రాష్ట్ర స్థాయిలో కళా ఉత్సవానికి ఎంపిక కాబడినారని సుధర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా కొత్త వెంకటేష్, సంజీవలు వ్యవహరించగా, సమగ్ర శిక్షా కో ఆర్డినేటర్ అర్శం రాజు, సాంబయ్య, డిసిఈబి సహాయ కార్యదర్శి యాసం విక్రమ్ రాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో వైద్యశిభిరం ఏర్పాటు, డ్రైడే ఫ్రైడే

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** రోహీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గోగుపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్‌లోని రాంనగర్ గ్రామంలో డా. సుచరిత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు మరయు డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. అనారోగ్య సమస్యలతో బాధపడతున్న వారికి తగు సూచనలు ఇచ్చి మందులు పంపిణీ చేయడం, జ్వరాలు వచ్చిన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం, మరియు పరిసరాలను పరిశుభ్రంగా పెటుకోవాలి, ఎప్పటి చెత్త అప్పుడే శుభ్రం చేసుకోవాలని నీటి నిలువ లేకుండా పరిశుభ్రంగా పెట్టుకోవాలని వివరిచారు. ఈ క్యాంపులో వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ జైల్ బాబు, ఆశ హేమలత గ్రామపంచాయితీ కార్యదర్శి లక్ష్మినారాయణ, కరోబర్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దీపావళి టపాసులు కాల్చటంపై అవగాహన

**-పటాసులతో ప్రమాదకర వ్యాధులు -పటాసులు కాల్చవద్దని రాజుపేట విద్యార్థుల ప్రతిజ్ఞ -శబ్ద వాయు కాలుష్యాలకు దూరంగా ఉండాలి**



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలం, రాజుపేట గ్రామంలో ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ మరియు ప్రతిజ్ఞ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..దీపావళి బాంబులు కాల్చడం వల్ల కార్బన్ మోనాక్సైడ్, కార్బన్‌డైఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, మెగ్నీషియం ఆక్సైడ్ తదితర కార్బన్ అకర్బన విషపదర్థాలు మన మన చుట్టూ ఉన్న వాతావరణ కలుషితం చేస్తాయని ఈ రసాయన పదార్థాల కలుషితం వలన నేల, గాలి, నీరు కలుషితం అవుతాయని పర్యావరణ సమసతుల్యత దెబ్బతింటుందని చిన్న పిల్లలకు అస్తమా లాంటి ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని చర్మవ్యాధులు రకరకాల ఎలర్జీలు వస్తాయని తెలిపారు. మన పరిసరాలను మనమే కాపాడుకోవాలని క్రాకర్స్ కాల్చడం అంటే డబ్బులు కాల్చడం వంటిదని బాంబుల మోత భవిశ్యత్తుకు కోత అని తెలిపారు. బాంబుల మోత వల్ల పాలిచ్చే జంతువులు, పక్షులు, మూగజీవాలు, శబ్ధాల కాలుష్యం వల్ల సరిగా పాలివ్వని పక్షులు గుడ్లు వదిలి వెళ్తాయని అన్నారు. అనంతరం విద్యార్థి, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆ ప్రతిజ్ఞలో ప్రతిజ్ఞ నేను బాధ్యతగల పౌరునిగా సామాజిక బాధ్యతతో ఈ దీపావళి పండుగ సందర్భంగా నా చుట్టూ ఉన్న ప్రజలకు సమాజానికి హాని జరగకుండా కాలుష్యం కూరలో ఎవరు చిక్కపడకుండా అందరి ఆరోగ్యం నా ఆరోగ్యంగా భావిస్తూ ఈ పండుగ సందర్భంగా బాంబులు, పటాసులు, క్రాకర్స్ కాల్చనని ప్రతిజ్ఞ చేస్తూ నా బాధ్యతగా నా పర్యావరణాన్ని నా పరిసరాలను కాపాడుకుంటానని ప్రతిజ్ఞ చేస్తూ ప్రమాణం చేస్తున్నాను జైహింద్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, బానోత్ బాలాజీ, లక్ష్మినారాయణ. రాజ్యలక్ష్మి, మహాదేవి, పద్మ, లావణ్య, ప్రమీల, ఆస్మా బేగం, పీఈటి సుజాత, రాసమల్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకునే వారి మాటలు నమ్మొద్దు

**-ములుగు నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జీ చిటమట రఘు**



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఒక్క ముదిరాజ్ అభ్యర్థిగా ఎమ్మెల్యే బిఫామ్ ఇవ్వలేదు సర్పంచ్‌గా, జెడ్పివెస్ చైర్మన్ ఉన్నప్పుడు గుర్తుకు రాని ముదిరాజ్‌లు ఇప్పుడు గుర్తుకు వస్తున్నారా, కులాల పేరు చెప్పి ముదిరాజ్ ఓట్లను అడిగే వారిని నిలదీయండి. శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ ముఖ్యమైన సమావేశము ఏర్పాటు చేయగా, ములుగు నియెజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జ్ చిటమట రఘు మాట్లాడుతూ..పబ్బం గడుపుకోవడం కోసమే రాజకీయ పార్టీలకు మోసం చేయడం కోసమే కుల సంఘాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని అన్నారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్, పల్లెబోయిన అశోక్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ కుటుంబ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ములుగు జిల్లా అధ్యక్షుడిగా బొల్లు దేవేందర్‌ను రెండే సంవత్సరాల క్రితం నిచమించారని, అన్ని రాజకీయ పార్టీలు దినిని గమనించాలని కోరారు. ముదిరాజుల ఆత్మగౌరవమును రాజకీయ పార్టీల వద్ద కోళ్ల వెంకన్న తాకట్టు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని కోళ్ల వెంకన్న ఏరోజు కూడా ముదిరాజుల సమస్యలపై గాని వారి అభివృద్ధిపై గాని ప్రభుత్వాన్ని కోరిన దాకాలు లేవు, పోరాటం చేసిన సందర్భాలు కూడా లేవని అన్నారు. గతంలో కూడా కులం పేరు చేప్పి పూట గడుపుకునే వాడని అతనిని ఎవరు నమ్మొదని ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులను ముదిరాజ్ కుటుంబ సభ్యులను కోరడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించండి

**- సిపిఐ నాయకులతో వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సహకరించాలని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు కోరారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి కేఆర్ నాగరాజు విచ్చేసి సిపిఐ ప్రజా సంఘాల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో నిరంకుశ, నియంతృత్వ కేసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అణిచివేతకు, వివక్షతకు గురయ్యారని



అన్నారు. ప్రజాధనాన్ని కేసిఆర్ కుటుంబ సభ్యులు దోపిడి చేసి ప్రజల నెత్తిపై లక్షల కోట్ల రూపాయల భారం మోపారని అన్నారు. పేదల తరుపున పోరాడే కమ్యూనిస్టు పార్టీ తనకు సంపూర్ణ సహకారం అందిస్తే తాను నిరంతరం పేదలకు అందుబాటులో ఉంటానని అన్నారు. సిపిఐ రాష్ట్ర కాంట్రోల్ కమీషన్ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ కేఆర్ నాగరాజు ఉన్నత విద్యావంతుడని, అధికారిగా ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన వ్యక్తి అని ఆయన గెలుపు ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ, సమన్వయ కర్త సాయిని నరేందర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి పాల్గొన్నారు.

# అవినీతికి తావు లేదు మరొకసారి అవకాశం ఇవ్వండి

**-నిత్యం ప్రజల మధ్యలోనే ఉన్నాను**
**-కరోనా సమయంలో సేవలు అందించాను**
**-చావైనా బ్రతుకైనా మీ మధ్యలోనే ఉంటాను**
**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి**

దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త



అవినీతికి తావులేదు మరొకరసారి అవకాశం ఇవ్వాలని నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి నుండి ముద్దునూరు వరకు బైక్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ముందుగా దేవాలయంలో పూజలు చేశారు. ముద్దునూరు గ్రామం నుండి మొదలైన ఎన్నికల ప్రచార ర్యాలీ గుడ్డెల్గు లపల్లి, చంద్రయ్యపల్లి, మల్లంపల్లి, బల్యంత పురం, బొబ్బిరోనిపల్లి, మర్రిపల్లి, మహ్మదా పురం, నారాయణ తండా, తిమ్మ ంపేట, చలపర్తి, రేకంపల్లి, తొగ ర్రాయి గ్రామాల మీదుగా కొనసాగింది. ఆయా గ్రామా ల్లో పెద్దికి మహిళలు బతు కమ్మలు, డప్పు చప్పుళ్లతో కోలాటాలతో కార్య కర్తలు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని రంగాల్లో చాలా అభివృద్ధి చేశామన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, ఆరోగ్య ఉపకేంద్రాలు, సమైఖ్య భవనాల్లో మౌళిక వసతులు కల్పించా మన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఇప్పటి వరకు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రజల సంక్షేమానికి పాటు పడుతా మన్నారు. బడుగు బలహీన వార్గల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు ఆసరాగా నిలుస్తు న్నామన్నారు. 25 సంవత్స రాలు అధికార పార్టీలో ఉండి నియోజకవర్గంలో ఏమి జరగలేదన్నారు. ఐదు సంవత్సరాలకు ఒక్కసారి కూడా మీ గ్రామాల్లోకి రాలేదన్నారు. ముఖ్య మంత్రి కేసిఆర్ ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని అన్నారు.



రాభోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలుకు సాధ్యం కాదన్నారు. మరోసారి తనకు అండగా నిలిచి ఎన్నికల్లో గెలిపిస్తే ఎల్లప్పుడు ప్రజాసేవకుడిగా నర్సంపేటలో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిలి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు రేవూరి సురేందర్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, శంకేషి శోభ కమలాకర్, కొర్ర మధు, స్వామి, శారదకృష్ణ, తిరుపతిరెడ్డి, మైపాల్‌రెడ్డి, కూస రమేష్ , బండి జగన్నాథం, కొంగర అరుణ రవి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, తోటకూరి రాజు, శ్రీనివాస్, పల్లాటి భవాణి కేశవరెడ్డి, మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును ఈ నెల 30వ తేదిన వినియోగించుకొనే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. వంద శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే సంకల్పంతో గ్రామాలు, అర్బన్‌లో ప్రచారం చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వరకు నడవలేని 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే విధంగా ఎన్నికల సంఘం ఈ సంవత్సరం ఉద్యోగుల



తరహాలోనే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని అన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళికి విరుద్దంగా ప్రవర్తిస్తే 1950కు కల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ద శుక్ల, జీఏం ఇండస్ట్రీస్ హరిప్రసాద్, డీపీవో జగదీష్, జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## అర్చరీలో రజక పథకం సాధించిన రామిళ్ల అనయ

కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త

అర్చరీ అండర్-10 విభాగంలో కాటారం మండలకేంద్రానికి చెందిన రామిళ్ల అనయ రజక పథకం సాధించినట్లు తెలిపారు. ఈనెల 7, 8న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా లెవల్ స్కూల్ ఛాంపియన్ షిఫ్ ఎస్ఎఫ్ఎ స్పోర్ట్స్ ఫర్ ఆల్ వారు



నిర్వహించిన అండర్-10అర్చరీ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం నుండి రామిళ్ల అనయ యు-10అర్చరీ కాంపౌండ్ విభాగంలో రజత పథకం సాధించినట్లు తెలిపారు. కాగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. కోచ్ డి.శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ దావఖానాల్లో నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, భరత్‌కుమార్, పృధ్వీరాజ్, దుర్గ, హెచ్ఈవో సాంబయ్య, సీహెచ్‌వో సలోమీలు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దాస్యం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



వరంగల్ పశ్చిమ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాస్యం వినయ్ భాస్కర్ నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో నామినేషన్ పత్రాలను భద్రకాళి అమ్మవారి దగ్గర పెట్టి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తదనంతరం వడ్డేపల్లి గ్రామ దేవతపోచమ్మ తల్లిని దర్శనం చేసుకొని అనంతరం వారి నివాసంలో తల్లిదండ్రుల చిత్రపటానికి నివాళ్లర్పించి వారి ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేసేందుకై ఆర్టీవో కార్యాలయానికి బయలుదేరారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా ఈనెల 3వ తేదీ నుంచి మొదలైన నామి నేషన్ల స్వీకరణ శుక్ర వారంతో ముగిసింది. ఈసందర్భంగా జనగామ నియోజకవర్గంలో శుక్రవారం 35నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలో మొత్తం 57సెట్ల నామినేషన్లను వివిధ పార్టీలకు చెందిన 32మంది అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో శుక్రవారం 25నామినేషన్లు వేయగా, ఈనెల 3వ తేదీనుంచి నేటి వరకు 44సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా 28మంది వివిధ పార్టీలకు చెందిన, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

ఖానాపురం, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు ఉప్పు వెంకటరామనర్సయ్య పార్టీలో చేరగా వారిని కండువా కప్పి ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, క్లస్టర్ బాధ్యులు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దేవినేని వేణుకృష్ణ, సొసైటి డైరెక్టర్ నీలం సాంబయ్య, వార్డు సభ్యులు ఉప్పురాజు, పార్టీ నాయకులు నూకల పూర్ణచంద్రరావు, తరాల శ్రీనివాస్, బోడ పూలునాయక్, ఓర్సు రవి తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ నామినేషన్

## గులాబీమయమైన ఓరుగల్లు నామినేషన్‌లో పాల్గొన్న బండా ప్రకాశ్, గుండు సుధారాణి, బస్వరాజు సారయ్య

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గం గులాబీమయమైంది. జై కేసీఆర్.. జై కేటీఆర్..జై నరేందర్ అనే నినాదాలతో హోరెత్తింది. వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెలేనయ అభ్యర్థిగా నన్నపునేని నరేందర్ శుక్రవారం నామినేషన్



దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, కార్య కర్తలు, అభిమానులు వేలాదిగా తరలి రావడంతో దారులన్నీ కిక్కిరిసి పోయాయి. శివనగర్‌లోని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నివాసం నుండి ప్రారంభమైన నన్నపునేని



నరేందర్ నామినేషన్ ర్యాలీ పోస్టాఫీసు, చౌరస్తా, జేపిఎన్ రోడ్డు, మండి బజార్, పోచమ్మ మైదాన్ మీదుగా గోపాల స్వామి గుడి, ఎంజిఎం సర్కిల్ వరకు సుమారు వేలాది మందితో ముందుకు సాగింది. ఈ ర్యాలీలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్, బిఆర్ఎస్ వరంగల్ తూర్పు ఇన్‌ఛార్జి బండా ప్రకాశ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, ఉద్యమ కారులు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, మహిళల కోలాటాలు, కళాకారుల ఆట పాటలతో కార్యకర్తల కేరింతల నడుమ నినాదాలతో ఓరుగల్లు దద్దరిల్లింది. ఎంజిఎం సెంటర్‌లో భారీ గజమాలతో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూదన, బొల్లం సంపత్, కార్పొరేటర్లు గందె కల్పన నవీన్, సోమిశెట్టి ప్రవీణ్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, బోగి సువర్ణ సురేస్, పోశాల పద్మ స్వామి గౌడ్ తో క లిసి నన్నపునేని నరేందర్ నామినేషన్ సమర్పించారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో వరంగల్ తూర్పు ప్రజల ఆశీర్వాదంతో గత ఐదు ఏండ్లలో ఎంతో అభివృద్ధి చేశానని తాను చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందు ఉందన్నారు. అందరికీ అండగా ఉంటానని ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ మార్గనిర్దేశంలో ఈ నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు. తూర్పు ప్రజల దీవెనలతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్లీ మీ ముందుకు వస్తున్నా.. ఆశీస్సులతో ఆదరించాలని, కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నామినేషన్

## కాషాయమైన వరంగల్ తూర్పు నియోజకవర్గం నామినేషన్‌లో పాల్గొన్న బిజెపి నేతలు, ముఖ్య నాయకులు

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు, అభిమానులతో నగరమంతా కాషాయమయం అయింది. జై నరేందర్ మోడీ.. అనే నినాదాలతో హోరెత్తించారు. శుక్రవారం వరంగల్ తూర్పు



నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగాఆ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా తరలి వచ్చిన పార్టీ శ్రేణుల, వేలాది మంది కార్యకర్తలు, అభిమానలతో నగర దారులన్నీ కిక్కిరిపోయాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడా శాఖల మంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్ ఉంచి మున్సిపల్ ఆఫీసు వరకు బిజెపి నేతలు ముఖ్య నాయకులు, వేలాది మంది ప్రజలు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ ర్యాలీలో వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. అనంతరం ప్రదీప్‌రావు మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తనమీద ప్రేమతో ఇంత ఎత్తున తరలి వచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు చూపిన ఈ అభిమానానికి ఎప్పటికీ విధేయుడిగా ఉంటానని అన్నారు. మీ మీలో ఒకడిగా సేవ చేసేందుకు మీ ముందుకు వస్తున్నాని, తన నామినేషన్ కార్యక్రమానికి తరలి రావడమే విజయంగా భావిస్తున్నానని, ప్రజలంతా ఏకమై కమలం



గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరకాలలో బిఆర్ఎస్‌దే విజయం

## - దొంగల ముఠా అంతా కాంగ్రెస్ పార్టీలోనే ఉంది
## - వారికి పరకాలలో స్థానం లేదు
## - చల్లా ధర్మారెడ్డి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పరకాలలో బిఆర్ఎసదే విజయమని దొంగలంతా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని వారికి



పరకాలలో స్థానం లేదని పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం సంగెం మండలం నార్లవాయి, ఎల్గురుస్టేషన్, నర్సానగర్, బిక్కోజి నాయక్‌తండ గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లా డుతూ ఎవరెన్ని కుట్రలు పన్నినా పరకాలలో బిఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత తొమ్మిదిన్నర ఏళ్లలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. గులాబిజెండా నిరుపేదలకు అండగా నిలి చిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలు గులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడలేని పథ కాలను



రాష్ట్రంలో అమలు చేశారన్నారు. దొంగ లంతా కాంగ్రెస్ పార్టీలో చేరారని, బిఆర్ఎస్ గెలుపును ఆపడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల దీవెనెలతో బిఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. మూడోసారి కేసిఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

*వేలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:*




స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి తన నామినేషన్ దాఖలాలు చేశారు. నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీఆ వెళ్లి రెండు సెట్లు వేశారు. నామినేషన్ ప్రక్రియకు ఎమ్మెల్యే డా.టి రాజయ్య, జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, తాటికాయల సర్పంచ్ పెసరు రమేష్, కడియం కుమారై కావ్య, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో టిఆర్ఎస్ జండా ఎగరడం తథ్యమని, మెజారిటీ కోసం ప్రతి కార్యకర్త పార్టీకి కట్టుబడి కృషి చేయాలని కడియం సూచించారు. నామినేషన్ ప్రక్రియకు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి మండల గ్రామ నాయకులు అభ్యర్థి కడియం శ్రీహరి నామినేషన్ కు భారీగా తరలి వెళ్లారు.

# నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్

*వరంగల్ నవంబర్ 10 ప్రభాతవార్త:*



నామినేషన్ చివరి రోజు వరంగల్ తూర్పు బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి కి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కారు పార్టీ కాంగ్రెస్ పార్టీ లాగా మాటలు మార్చే సిద్దాంతలు బిజెపివి కావని ప్రజాభివృద్ధికి కట్టుబడి ఉంటుందని అన్నారు. దేశాభివృద్ధి రాష్ట్రాభివృద్ధి కావాలంటే బిజెపి అధికారంలో కి రావాలని దానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ కోరారు. బిజెపి శ్రేణులు కార్యకర్తలు అభిమానులు అసంతృప్తిని పక్కన పెట్టి బిజెపి గెలుపుకోసం ఏకతాటిపై నిలబడాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

*మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికలనేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మహబూబాబాద్ నియోజకవర్గానికి మొత్తంగా వివిధ పార్టీలు, స్వతంత్ర్య అభ్యర్థులు 22మంది అభ్యర్థులు 40సెట్లను దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ నెల 13న నామినేషన్ పత్రాల స్రూట్నీ ఉంటుందని, 15న అభ్యర్థుల ఉపసంహరణ ఉంటుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ నెల 30న అసెంబ్లీఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడుతాయని అన్నారు.




# మారుతున్న కాలానికి అనుగుణంగా పంట సాగుచేయాలి




**రఘునాథపల్లి, నవంబరు 10 (ప్రభాతవార్త) :** మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించాలని సహాయ విస్తరణ సంచాలకులు డాక్టర్ స్వర్ణలతాదేవి అన్నారు. మండలంలోని నిడిగొండలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి కేంద్రీయ పత్తిపరిశోధన సంస్థ నాగపూర్ సంయుక్తంగా కిసాన్‌మేళ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర్ణలతాదేవి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకులు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పత్తిసాగు, ప్రస్తుతం సాగుచేస్తున్న విధంగా కాకుండా అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచించారు. పత్తిసాగులో గులాబీ రంగు పురుగు సోకడం ద్వారా పత్తి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని ముందస్తుగా మందులు పిచికారి చేయడం ద్వారా నివారించవచ్చన్నారు. పంటకాలం పూర్తి కాగానే రోటివేటర్ సహాయంతో పత్తిచెట్లును చిన్నచిన్న ముక్కలుగా చేసి వదిలేస్తే అది మట్టిలో కలిసిపోయి పంటకు బలాన్ని ఇస్తుందని పత్తి చెట్లను కాల్చవద్దని అన్నారు. రబీలో వరిసాగుచేసే రైతులు నవంబరు నెల ఆఖరులోపు నారు చేసుకోవాలని యాసంగిలో దొడ్డురకం వరితోపాటు సన్నరకమైన ఆర్ఎన్ఆర్ వరిసాగు చేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని, నాటుచేసుకుంటే దిగుబడి తక్కువ రావడంతోపాటు కూలిల కొరత ఉంటుందని అందుకే పత్తిరైతు విత్తనం వెదజల్లితే ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ వస్తుందన్నారు. వరికోసిన తరువాత వరికొయ్యలు గడ్డిని కాల్చకుండా పంట పొలంలో కలియదున్నాలని అన్నారు. పంటలు సాగుముందు దుక్కులు దున్నికొని వచ్చి కొట్టి, పెసర వేసుకుని పంట పొలంలో కలియ దున్నితే సేంద్రీయ ఎరువుగా తయారై పంటలకు బలాన్ని ఇస్తుందన్నారు. ఈ మేళాలోరైతులకు పంటలు, కూరగాయల సాగుపై అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. శాస్త్రవేత్తలు దామోదర్‌రాజు, వీరన్న, అనిల్‌కుమార్, మల్లయ్య, సునీత, ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి లత, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులు, గ్రామసర్పంచ్ బీర్రు లక్ష్మీ, పరుశరాములు, రైతులు మంతపురి యాదగిరి, మాల్లరాజు, రాంరెడ్డి, శాంత, ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టును తనిఖీచేసిన ఎన్నికల పరిశీలకుడు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.రాజామణి ఐఏఎస్, బచ్చన్నపేట మండలం కొన్నె క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వే లైన్స్ టీంను చెక్‌పోస్టును తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని సూచించారు. జనగామ నియోజకవర్గ పరిధిలో ఎన్నికలలో ఏదైనా ఫిర్యాదులు ఉంటే కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, ఫిర్యాదులను 8121278146 నబర్‌కు చేయవచ్చునని, అదేవిధంగా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు మూడోసెట్ నామినేషన్ దాఖలు

**పాలకుర్తి, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలకేంద్రం తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేసిన సంగతి విధితమే. అందులో భాగంగానే దయాకర్‌రావు తరుపున పార్టీ జిల్లా నాయకులు పల్లాసుందర్ రాంరెడ్డి రెండవ నామినేషన్‌సెట్ దాఖలు చేయగా, మూడవ సెట్‌నామినేషన్‌ను కొడకండ్ల జడ్పీటీసీ కేలోతు సత్తెమ్మ దాఖలు చేశారు. కాగా, దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా రెండుసెట్లు నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా మూడవ సెట్ నామినేషన్‌ను శుక్రవారం దాఖలుచేశారు.

## గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

**చిల్పూర్, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ పరిధిలోని యావలబోర్డు తండాలో ఎన్నికల్లో భాగంగా వాహనాలు తనిఖీచేస్తుండగా అక్రమంగా గుడుంబా తరలిస్తున్న భగవత్ రవి నుంచి ఆరు లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా రవిని అదుపులోకి తీసుకుని గుడుంబాతోపాటు, స్పెండర్ బైక్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ భాస్కర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, కానిస్టేబుల్ శ్రీనివాస్, దస్తగిరి పాల్గొన్నారు.

## క్రషర్ పనులు నిలిపివేయాలని గ్రామస్తుల ఆందోళన

**రఘునాథపల్లి, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



మండలంలోని ఇబ్రహీంపూర్ శివారులోని క్రషర్‌లో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారని ఆగ్రహించిన మాధారం, ఇబ్రహీంపూర్ గ్రామస్తులు శుక్రవారం క్రషర్‌వద్ద పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు గుడి రాంరెడ్డి, దొరగొల్ల బలమ్మ(యాదగిరి) మాట్లాడుతూ గతంలో క్రషర్‌లో బాంబులు పెట్టడం ద్వారా పెద్దఎత్తున శబ్దాలు రావడంతోపాటు భూమి ఇంటి గోడలు పగుల్లు పట్టాయని దీంతో పెద్దఎత్తున ఆందోళన చేయడంతో క్రషర్లు కొన్నినెలలు మూసివేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కొత్త వ్యక్తులు క్రషర్లను నడుపుతూ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 20ఫీట్లలోతు బోరువేసి అందులో బాంబులు పెట్టి పేల్చడం ద్వారా రాళ్లు ఎగిరిపడి పంటపొలాల్లో పడుతున్నాయని, అదేవిధంగా దస్తు పంటలపై పడుతుండడంతో పంటలు సరిగా పండడం లేదని, రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత జరుగుతున్నా మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రషర్ పనులు నిలిపివేసి నిర్వాహకులపై శాఖ పరమైన చర్యలు తీసుకుని గ్రామస్తులకు న్యాయంచేయాలని స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అరూరి శ్రీనివాస్, బన్నీ శ్రీనివాస్, రాజు, ఉమ్మగోని ఉప్పలయ్య, సాంబ, రాజేష్, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



మండలంలోని కొన్నె గ్రామంలో గురువారం తాటికాయల పారుపల్లి పోచయ్య మరణించగా ఆయన ఇంటికి వెళ్లిన కొన్నె సోషల్‌మీడియా ఇన్‌చార్జి కోడూరు శివకుమార్ వారిని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందచేశారు. కొప్పురపు సిద్దారెడ్డి, తాటికొండ రామాంజనేయులు, మల్ల నర్సమ్మ, సిద్దిరాములు, లక్ష్మణ్‌గౌడ్, రామచంద్రయ్య, అంబాల క్రాంతికుమార్, ఇటికాల అభినయ్, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి కొమ్ముసాయి రాజీనామా

**దేవరుప్పుల, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



దేవరుప్పుల మండలంలో సింగరాజుపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు కొమ్ముసాయి, సంఘం నాయకులు శుక్రవారం పార్టీకి రాజీనామా చేశారు. ఈసందర్భంగా కొమ్ముసాయి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి పార్టీ కోసం, పార్టీ గెలుపుకోసం కృషిచేసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల గెలుపుకోసం పనిచేయడం జరిగిందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేసినా పట్టించుకోని నాయకత్వం, మొదటినుంచి కష్టపడిన వారికి పార్టీలో విలువలేదని అందుకోసం పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆర్థికోసం ప్రజలకోసం సేవచేసినా పట్టించుకోని నాయకులు ఎవరు డబ్బులు ఇస్తే వారి భజన పాడుతూ వారిని నెత్తిన పెట్టుకుని ఊరేగుతున్నారని, నేను చేసిన వ్యక్తిగత సేవా కార్యక్రమాలను కూడా పార్టీ ఖాతాలోనే వేయడం జరిగిందని, చేసిన కార్యక్రమాలను అధిష్ఠానం కానీ లోకల్ లీడర్లు గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. తదుపరి కార్యాచరణను అనుచరులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## నామినేషన్ వేసిన లిబరేషన్ పార్టీ అభ్యర్థి రమేష్‌రాజా

**పాలకుర్తి, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి నియోజకవర్గం సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా శుక్రవారం నామినేషన్ వేశారు. ఈసందర్భంగా పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్‌కు పార్టీ మండల కార్యదర్శి జీడి సోమయ్య, సామాజిక కార్యకర్త గుమ్మడిరాజుల సాంబయ్యతో కలిసి నామినేషన్ పత్రాలు అందచేశారు.

# గ్రామాల్లో ఇంటి, నల్లా పన్నులు వందశాతం పూర్తిచేయాలి



**బచ్చన్నపేట, నవంబరు 10 ప్రభాతవార్త :**
మండలంలోని అన్ని గ్రామల్లో ఇంటి, నల్లా పన్నులు వందశాతం వసూలు చేయాలని బచ్చన్నపేట ఎంపీడీవో రఘురామకృష్ణ సూచించారు. శుక్రవారం మండలపరిషత్ కార్యాలయ మీటింగ్ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ నుంచి జూన్ వరకు వందశాతం పన్నులు వసూలు చేయాలన్నది ప్రభుత్వ నిబంధన అన్నారు. కానీ ఇంతవరకు వందశాతం వసూలు కాలేదన్నారు. ఈనెలాఖరులోపు ప్రతీ గ్రామపంచాయతీ వందశాతం వసూలు చేయాలన్నారు. కార్యదర్శులు, కారోబార్ల ప్రతీ రోజు ఉదయం ప్రజల వద్దకు వెళ్లి పన్నులుచెల్లించాలని కోరాలనారు. ప్రజలు సైతం తమవంతు బాధ్యతగా ఇంటికి వచ్చే పంచాయతీ కార్యదర్శి, కారోబార్‌కు సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పన్నులు వసూలు అయితేనే గ్రామంలో కరెంటుబిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐ, సిబ్బంది వేతనాలు చెల్లించే వీలు కలుగుతుందని అందుకే 2023-24సంబంధించిన పన్నులు వెంటనే చెల్లించాలన్నారు. సంబంధిత అధికారులు రికార్డులు వెంట వెంటనే అప్‌డేట్ చేయాలని, ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత సిబ్బందిపై ఉంటుందన్నారు. ప్రతీరోజు ఎనిమిదిగంటలకు పైగా విధులు నిర్వర్తించినప్పుడే వేతనాలు వర్తిస్తాయని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు పాల్గొన్నారు.

# ప్రార్థన సమయంలో డీజే ఎంట్రీ?

## -చౌరస్తా సెంటర్‌లో ట్రాఫిక్ జామ్!

**పరకాల-ప్రభాతవార్త**
పరకాల సెగ్మెంట్‌లో నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు శుక్రవారం బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అయితే ఆ అభ్యర్థి రాకముందే సమయం 12:30 గంటల నుంచి 2:15 నిమిషాల వరకు డీజే సౌండ్‌తో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అదే సమయంలో అక్కడ ఉన్న ఒక ప్రార్థన మందిరంలో వారు ప్రార్థనలు చేస్తున్నారు. డీజే సౌండ్‌తో వారికి ఆ గురువు చేస్తున్న ప్రార్థన వినిపించకపోవడంతో వారిలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. ఇదిలా ఉండగా ఆ సమయాలలో బస్ స్టేషన్ నుంచి బయటికి వెళ్లే బస్సులు, ద్విచక్ర వాహనాల వ్యక్తులు ఆ సమయంలో వేచి ఉండాల్సిన దౌర్జన్యకర పరిస్థితి నెలకొంది. అయినా ఎన్నికల ఆ సమయంలో కమిషన్ నిఘా విభాగం వాహనం ఇక్కడ సంచరిస్తున్న ఎవరికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూడాల్సిన బాధ్యత విస్మరించిందని పలువురు విమర్శిస్తున్నారు. నడి రోడ్డుపై ఈ రాజకీయ పార్టీల సమావేశాలు ఏమిటని విమర్శిస్తున్నారు. వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు సైతం బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్‌లో నిర్వహిస్తున్న మీటింగ్‌ల పట్ల ఈసడించుకుంటున్నారు. అదే దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు మసులుకొంటే మర్యాదగా ఉంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నామినేషన్ ర్యాలీలో పగడాలకు...నీరా జనం

## -కాషాయమయంలా మారిన పరకాల

## -వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు,ప్రజలు

## -అడుగడుగునా స్వాగతం పలికిన మహిళలు

## -పదివేల మందితో కాళీ ప్రసాద్ ర్యాలీ



**(పరకాల- ప్రభాతవార్త)**
పరకాల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు అశేష జనవాహిని మధ్య పరకాల ఆర్డీవో కార్యాలయానికి నిమినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలో కాళీ ప్రసాద్ మాట్లాడుతూ తన గెలుపు కోసం పెద్ద ఎత్తున పాల్గొన్న వేలాదిమంది కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీతో ప్రత్యర్థుల గుండెల్లో హడలు మొదలైందని అన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పై ఉన్న వ్యతిరేకత కారణంగా నామినేషన్‌కు ఇంత పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారని తెలిపారు. నామినేషన్ ర్యాలీకి వచ్చిన ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించినట్లు తెలిపారు. పరకాలలో బిజెపి పార్టీ సునామీ మొదలైందన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఓడించి బిజెపి పార్టీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కూటిపోయే నిర్మాణాలు చేసే ఇద్దరు కాంట్రాక్టర్లు ఆపద సమయంలో ప్రాణాలు కాపాడే వైద్యుని మధ్య పరకాల సెగ్మెంట్‌లో కోరుకొనసాగనుందని కాళీ ప్రసాద్ స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సమాజాన్ని అన్ని రకాలుగా మోసం చేసిందని విమర్శించారు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని చేయలే, దళితులకు మూడెకరాలు ఇస్తానని ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రదానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకంలో నిరుపేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం స్థిరంగా ఉండాలని, మోడీ నాయకత్వంలో బీసీ సీఎం కావాలనేది ప్రజలే నిర్ణయించుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలు డబ్బులు మద్యం ఎవరు ఇచ్చిన తీసుకోని ప్రజాసేవలో ముందుండే బిజెపికి ఓట్టు వేసి గెలిపిస్తే పరకాల అభివృద్ధి చెందుతుందన్నారు. పేదల పార్టీ అయినా బిజెపి నిరంతరం పేదల కోసమే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, గ్రామాల్లో అభిశీద్ధి జరుగుతుందంటే అది కేంద్రం పంపించే నిధుల వల్లనే అని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు ప్రచారానికి వెళ్తే ప్రజలు తిరుగబడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వందల ఎకరాలు, వందల కోట్లు సంపాదించారని విమర్శించారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పరకాల గడ్డపై కాషాయ జెండా ఎగరవేస్తామన్నారు. బిజెపికి ప్రజల ఆశీర్వదంతో అసెంబ్లీలో అడుగుపెడతానని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరహరి వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ విజయ్‌చందర్ రెడ్డిన, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, దేవు సాంబయ్య, కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి వార్త

# ముదిరాజుల ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

**బచ్చన్నపేట, నవంబరు 10 ప్రభాతవార్త :**



నేడు(శనివారం) బచ్చన్నపేటలో జరిగే జనగామ నియోజకవర్గ ముదిరాజుల ఆశీర్వాద సబను విజయవంతం చేయాలని ముదిరాజు మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గంగరబోయిన ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్ ఆదేశాల మేరకు నియోజకవర్గం ముదిరాజ్ కులస్తులు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బండా ప్రకాష్, మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ పిట్టల రవీందర్ హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లాచైర్మన్ నీల రాజు, డైరెక్టర్లు నిమ్మల స్వామి, వొద్ది వెంకటయ్య, మండల అధ్యక్షుడు గంగరబోయిన ఉప్పలయ్య, యూత్ మండల అధ్యక్షుడు నీల రమేష్, మండల ఉపాధ్యక్షుడు పంబాల మల్లేశం, సంఘం నాయకులు పెరబోయిన పర్శరాములు, ఎద్దురమేష్, గంగరబోయిన ఐలయ్య, ఎద్దు మురళి, నర్సింహులు, కిష్టయ్య పాల్గొన్నారు.

# చల్లా కళ్లకు ఆపరేషన్ చేయించుకో!

## -దళితుని ముఖ్యమంత్రి చేస్తానన్న అబద్దాలకోరు కేసీఆర్

## -మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

**పరకాల, నవంబర్ 10, ప్రభాతవార్త**
పరకాలలో బిజెపి విత్తనం లేదని ఎద్దేవా చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రెండు కళ్లకు ఆపరేషన్ చేయించుకోని కాషాయ సైన్యాన్ని చూడమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి హితవు పలికారు. శుక్రవారం బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ నామినేషన్ అనంతరం బస్టాండ్ చౌరస్తాలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు కొనసాగిన హయాంలో చేసిన అభివృద్ధి ఏమిటనేది చెప్పాలన్నారు. పరకాల ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు వర్షాకాలంలో అలమటిస్తున్న పట్టించుకోలేదని అలాంటి వాడికి ఓట్లేస్తే మీరు వరదలు కొట్టుకపోతారని సూచించారు.

**బిజెపితోనే సుస్థిర పాలన..**
బిజెపితోనే కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం సాధ్యమవుతుందని బిజెఇప రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ అభ్యర్థి కాళీ ప్రసాద్‌తో కలిసి రోడ్ షో పరకాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మళ్లీ ప్రభుత్వం మళ్లీ మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమపై విష ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో అమలు జరిగే ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం నిధులున్నాయన్నారు. ఈ ప్రాంతంలో బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తారని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కాళీ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# టూరిస్టును కాదు

- ఐదు సంవత్సరాలకొకసారి పారాషూట్ వేసుకొని రాను...
- ప్రజల్లో ఉండేవాడిని... పిలిస్తే పలుకుతా...
- ఈ గడ్డ వనమాఅడ్డా...నామినేషన్ దాఖలు చేసిన వనమా
- సింగరేణి కార్మికులకు లాభాల్లో సింహభాగం ఇచ్చిన ఘనత కేసీఆర్ ది
- రూ.400కే సిలిండర్ ఇవ్వనున్న కేసీఆర్
- బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు, వనమా

కొత్తగూడెం, నవంబర్ 10 - ప్రభాతవార్త:



వనమా వెంకటేశ్వరరావు టూరిస్టు కాదు... ఇక్కడే పుట్టాడు... ఇక్కడే పెరిగాడు.. ఈ గడనడ వనమా అడ్డా... ఐదు సంవత్సరాలకు ఒసారి పారాషూట్ వేసుకొని వచ్చేవాడు కాదు... పిలిస్తే పలికే ప్రజల్లో ఉండే కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ తాతా మధు, వనమాలు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. చుట్టపు చూపుగా వచ్చి వెళ్లే వారితో పాటు ఇతర పార్టీల వారు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వారి మాటలు నమనమవద్దని, ఓటర్లకు సూచించారు. వనమా వెంకటేశ్వరరావు కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. వనమా నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అటువంటి నాయకుడిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మంచినీటి కోసం అల్లాడే ప్రజల దాహార్తిని కిన్నెరసాని జలాలను అందించిన మహానుభావుడు వనమా అని కొనియాడారు. త్వరలో గోదావరి జలాలను సైతం కొత్తగూడెం నియోజకవర్గానికి తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 76 జీవో ద్వారా కొత్తగూడెం ప్రజలకు పట్టాలి ఇప్పించిన ఘనత వనమాదేనని అన్నారు. అండర్ బ్రిడ్జి మొర్రేడు వాగు బ్రిడ్జి, గోధుమవాగు బ్రిడ్జి ఇలా అనేక కార్యక్రమాలు చేసిన వనమాను గెలిపించాలని కోరారు. రూ.3 వేల కోట్లతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించిన వనమా గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సింగరేణి లాభాల్లో సింహభాగం కార్మికులకు బోనస్‌గా ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని పథకాలు రాష్ట్ర ప్రజలకు అందాలంటే రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాలని కొత్తగూడెంలో వనమా వెంకటేశ్వరరావు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వనమాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## పట్టణంలో బీజేపీ ప్రచారం

భూపాలపల్లి, నవంబర్10, ప్రభాతవార్త



బీజేపీ నియోజక వర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్, పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని కాకతీయకాలనీ, బ్యారక్స్, ఎండి క్వార్టర్స్‌లలో కౌన్సిలర్ అభ్యర్థి రేగళ్ల రవిందర్ సమక్షంలో గడప గడపకు బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొని ఓటర్లను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మేటి రాంరెడ్డి, జోడు కృష్ణ, కోరే సుధాకర్, ఊరటి మునిందర్, కరివేద మనోహర్, భాస్కర్, లోకేష్, బోరం రాజయ్య, రాజ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, తూటి రాజు, నాంపల్లి కుమార్, గీస సంపత్, గోగుల శ్రీనివాస్, వేశాల సత్యవతి, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపించాలి

భూపాలపల్లి, నవంబర్10, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంను మరింత అభివృద్ధి చేయటం కోసం మరో మారు గెలిపించాలని ఎంఎల్ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం పట్టణంలోని 2వ వార్డు ఆకుదారివాడ, ఫక్కిర్‌గడ్డలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంకు వచ్చిన సందర్భంగా డప్పు వాయిద్యాలతో, మహిళలు మంగళహారతులు పట్టారు. భూపాలపల్లి పట్టణ అభివృద్ధి మరింత జరగాలంటే మూడవ సారి ముచ్చటగా సీఎం కేసిఆర్ నాయకత్వంను బలపరచి ఈ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో అభివృద్ధి జరగలేదని, నాకు ఒక్క అవకాశం కల్పించాలని వస్తున్న నాయకులకు భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు జరిగిన అభివృద్ధిని చూసి మరో మారు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

భూపాలపల్లి, నవంబర్10, ప్రభాతవార్త



భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి గండ్ర సత్య నారాయణ రావును గెలిపించాలని కోరుతూ పట్టణంలో ని కారల్‌మార్క్స్ కాలనీలో శుక్రవారం ఆయన సతిమణి పద్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లి నియోజక వర్గంకు అభివృద్ధి జరగాలంటే కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, కుర్మిళ్ల రజిత శ్రీనివాస్, చల్ల రేణుక, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శికి సన్మానం

పాల్వంచ, నవంబర్ 10 - ప్రభాతవార్త: బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావును బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ మండల బీజేపీ నాయకులు పాల్వంచలోని జగన్నాథపురంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ప్రత్యేక పూజల



అనంతరం వారికి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించారు. ప్రసాదం అందించారు. జిల్లాలో బీజేపీ నాయకులతో పార్టీ స్థితిగతులు తెలుసుకున్నారు. పార్టీలో క్రమశిక్షణతో మెదిలితే చాలా ఎదుగుదల ఉంటుందని, దానికి తానే ఉదాహరణ అని అన్నారు. మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, జలీల్, ముకుందరావు, క్రాంతి, సీతారాం, హాతీరాం, విజయ్, రాంబాబు పాల్గొన్నారు.

# మీలో ఒకడిగా ఉన్నా...

- మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా
- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
- బీఆర్ఎస్‌లోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చేరిక

చండ్రుగొండ, నవంబర్ 10 - ప్రభాతవార్త:

మీలో ఒకడిగా ఇప్పటి వరకు ఉన్నా... మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. మండలంలో శుక్రవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చేసిన అభివృద్ధిని వివరించారు. మద్దుకూరులోని వెంకటేశ్వరస్వామి, సమ్మక్క సారలక్క ఆలయాల్లో పూజలు చేసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దామరచర్ల, రామక్కబంజర్, అయ్యన్నపాలెం, చండ్రుగొండ, ఇమ్మడి రామయ్యబంజర్, రావికంపాడు, గుర్రాయిగూడెం, పోకలగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజల నుంచి ఓట్లు అభ్యర్థించారు.



- బీఆర్ఎస్‌లోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చేరిక

మండలంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో పెద్దఎత్తున చేరికలు జరిగాయి. కొత్తగూడెం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంకా రామారావు, మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి యాకూబ్ ఆలీ, ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) సమక్షంలో పార్టీలో చేరారు. అదే విధంగా కిషన్‌గౌడ్, కుంచపు కన్నయ్య, బీజేపీకి చెందిన రాంబాబు, లక్ష్మీ, యూత్ కాంగ్రెస్‌కు చెందిన వహాబ్‌పాటు, సయ్యద్ బషీర్, రాహుల్, మధు చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, సూరా వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.


# ఘనంగా ముగిసిన కళా ఉత్సవాలు

మహబూబాబాద్‌రూరల్, ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లాస్థాయి కళా ఉత్సవాలను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎంఎవో చంద్రశేఖర, ఎంఈవో పుల్‌చందులు మాట్లాడుతూ విద్యార్థులు రెండురోజుల పాటు కళా ఉత్సవ కార్యక్రమంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. క్రీడల్లో, వివిధ కళల్లో గెలుపు




ఓటములు సహజమని కష్టపడి శ్రమించినప్పుడే విజయాలు సాధించవచ్చన్నారు. ఈ కళా ఉత్సవాల్లో 10అంశాల్లో పోటీలు నిర్వహించామని, నటన నృత్యాలు వాయిద్య, సంగీతం, సాహిత్య రంగాల్లో మానుకోట జిల్లాకు విశిష్టత స్థానం ఉందని కళల్లో కూడా విద్యార్థులు ప్రావీణ్యం సాధించినప్పుడే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ది జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శ్రీరాములు, సహాయ అధికారి సుధాకర్, రెడ్‌క్రాస్ ఆర్గనైజర్ టివి ప్రసాద్, ఆజాద్ చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, వసంత, ముని, శ్రీనివాస్, సిఆర్‌పిలు బాబులాల్, రవీందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానుకోట కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీగా రాము



మహబూబాబాద్, ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ జాయింట్ సెక్రటరీగా సూరనేని రామును జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరనేని రాము మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా తనకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో పనిచేస్తానన్నారు. జిల్లాలోని ప్రతి కార్యకర్తతో మమేకమై పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసుకుంటూ వెళితే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేస్తానని అన్నారు.

# విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

కురవి, నవంబర్10, ప్రభాతవార్త
మండలంలోని సూదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో వరంగల్‌కు చెందిన ఈడు టు ఆల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు విద్యాసామగ్రి, బూట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధరావత్ వెంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయాలనే ఆలోచన చాలా మంచిదని ఈ సంస్థ ద్వారా అనేకమంది పేద విద్యార్థులకు లాభం చేకూరాలని కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకులు




ఎర్రగుంట్ల అంబదాస్, భూపతి వెంకన్నలు మాట్లాడుతూ.. మొదటగా మేము చదువుకున్న పాఠశాల నుండి సేవా కార్యక్రమాలు ప్రారంభించాలని ఈ పాఠశాలను ఎంచుకోవడం జరిగిందన్నారు. మా సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మావంతు సహాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మద్దెల నాగరాజు, మల్లేష్, ఎసెంసి చైర్మన్ వెంకట నర్సయ్య, ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, మాధవరావు, తాతారావు, అస్మత్‌పాషా, అంజద్‌పాషా, విజయ్, సంధ్యారాణి, సురేష్, అంగన్వాడీ టీచర్లు నాగేంద్ర, జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్‌కు భారీగా తరలిన సిపిఎం శ్రేణులు

గార్ల, నవంబర్10 ప్రభాతవార్త:
మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి సిపిఎంపార్టీ అభ్యర్థిగా సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి, జాతీయ కమిటిసభ్యులు గార్లవాసి పాలడుగు భాస్కర్ మధిరలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి శుక్రవారం మండల సిపిఎం, సిఐటియు, కార్మిక, అనుబంధ సంఘాలు భారిసంఖ్యలో తరలి వెళ్ళారు. దళారులకు, పోరాటదారులకు మధ్య జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల సమస్యల కోసం పోరాటాలు సాగిస్తున్న వామపక్షాల అభ్యర్థులకు ఓట్లు వేసి అధికమెజార్టితో గెలిపించాలని సిఐపెం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. నిత్యవసర సరుకుల ధరలపెరుగుదల, రేషన్‌కార్డుల అందజేత, పెట్రోల్,గ్యాస్ ధరలను, తదితర ప్రజాసమస్యలపై నిత్యం ప్రభుత్వాలతో పోరాడుతున్న వామపక్షాల అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీలో ప్రజాగొంతుకను వినిపించేదుకు అసెంబ్లీకి పంపించాలని, మధిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా భరిలో నిలిచిన కార్మికసంఘం నాయకులు పాలడుగు భాస్కర్‌కు ఓట్లువేసి అత్యధిక మెజార్టితో గెలిపించి తీరాలని మధిర నియోజక వర్గం



ప్రజలను ఆయన ఈసందర్భంగా కోరారు. నామినేషన్‌కు తరలిన వారిలో సిఐపెం, సిఐటియు, వివిధ ప్రజాసంఘాలు, కార్యకర్తలు, అభిమానులు భూక్యహరి, కందునూరి కవిత, అలవాల సత్యవతి, సుజాత, ఈశ్వరలింగం, వెంకటేశ్వర్లు, లోకేశ్వరరావు, గోవిందు, వీరస్వామి, రేకశ్రీను, జడశ్రీను, తాళ్ళూరి రవీందర్, తదితరులున్నారు.

## అనాధిగా ఆయుర్వేద వైద్యానికి ప్రత్యేక స్థానం

కారేపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త :
అనాదిగా ఆయుర్వే వైద్యానికి ప్రత్యేక స్థానం ఉందని ఆయుర్వేద దేవుడు ధన్వంతరి అని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు జి తన్మయి శుక్రవారం పేర్కొన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆయుష్ హాస్పిటల్‌లో డా॥ జి తన్మయి ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఔషద శాస్త్రాన్ని సూచించిన ఆయుర్వేద దేవుడుగా ప్రసిద్ది చెందిన ధన్వంతరి పూజ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... పూర్వకాలం నుండి ఆయుర్వేద వైద్యానికి ప్రాముఖ్యం ఉందని, ఆయుర్వేదంతో అన్ని జబ్బులను నయం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్



సిబ్బంది డా॥ జి తన్మయి, స్వాతి, ప్రభాకర్, మండల వైద్యాధికారి డా॥ సురేష్, డా॥ శ్వేత, డా॥ ప్రభంద, డా॥ తులసిదాస్, పల్లె దవాఖాన డాక్టర్లు, సూపర్‌వైజర్ సూర్యం, పద్మ, సీహెచ్‌వో భద్రయ్య, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ముగిసిన నామినేషన్ల పర్వం

మరిపెడ, నవంబర్10, ప్రభాతవార్త
డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ స్థానానికి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయం ముగిసే సరికి 7నామినేషన్‌లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బానోత్ లింగన్న బ్లూఇండియాపార్టీ, గుగులోతు రవీందర్ బహుజన ముక్తిపార్టీ, సోమన్న యుగతులసి పార్టీ, ఇస్లావత్ రవీందర్ స్వతంత్ర అభ్యర్థి, నెహ్రునాయక్ స్వతంత్ర అభ్యర్థి, డాక్టర్ చారి ముంజారార్ స్వతంత్ర అభ్యర్థి, భూక్య మహేందర్ భారతి చైతన్య యెజన పార్టీల నుండి నామినేషన్‌లు దాఖలు చేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎక్కువ నామినేషన్‌లు దాఖలైనట్లు వారు తెలిపారు. మొత్తంగా 19నామినేషన్‌లు వచ్చినట్లు తెలిపారు

## ఖైదీలకు క్షయవ్యాధిపై అవగాహన



మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లా సబ్‌జైల్‌లో ఖైదిలకు క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జైలర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖైదిలకు హెచ్ఐవి, ఎయిడ్స్, హెపటైటిస్, ఆరోగ్య సమస్యలపై ఉచిత వ్యాది నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాది లక్షణాలైన రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువుతగ్గడం వంటి లక్షణాలను తెలియజేస్తూ చికిత్స విధానం ఎన్‌జెఈపి అందిస్తున్న సేవలను గురించి వివరించడం జరిగిందన్నారు. ఇతర ఆరోగ్య సమస్యలైన హెచ్ఐవి, సంక్రమిత, అసంక్రమిత వ్యాదుల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఖైదిలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ కృష్ణఅర్జున్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిఎంవో రవీందర్‌రావు, హెచ్.ఈ రాజు, రమేష్, కోఆర్డినేటర్ రమేష్, నీలిమ, స్వేత, అశోక్, రమేష్, శ్రీధర్, రామకృష్ణ, సబ్‌జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యయసాయ మార్కెట్‌కు ఐదు రోజుల సెలవు

మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త
నేటి నుండి నాలుగు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటించినట్లు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11, 12న వారంతపు సెలవు ఉందని, 13న సోమవారం దిపావళి పండుగకు ప్రభుత్వ సెలవు ఉన్నందున 14న వ్యాపారస్తుల కొరిక మేరకు మార్కెట్ యర్డు బందు చేస్తున్నట్లు తెలిపారు. రైతులందరు తిరిగి ఈ నెల 15 బుధవారం మాత్రమే మార్కెట్‌కు సరుకులు తీసుకురావాలని కోరారు.

## రాందాస్ విజయాన్ని కాంక్షిస్తూ పూజలు

కారేపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త :
వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్‌నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ దేవాలయం నందు మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు గుగులోత్ నాగవేణి శుక్రవారం ఆ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. దాస్‌ను మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పేట విద్యార్థిని ఎంపిక

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:
రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు అశ్వారావుపేట పట్టణానికి చెందిన విద్యార్థిని కెశిబోయిన భవ్యశ్రీలక్ష్మి ఎంపిక కాబడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ -13 స్థాయి చెస్ పోటీలు గురువారం గంగారంలోని సాయిస్ఫూర్తి డివివి స్కూల్ ప్రాంగణంలో జరిగాయి. ఈ చెస్ అకాడమీ టోర్నమెంట్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 150 మంది విద్యార్థులు పాల్గొనగా భవ్యశ్రీలక్ష్మి తృతీయ బహుమతి సాధించింది. ఈ క్రమంలో భవ్యశ్రీ రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ లాల్‌బహుదూర్ స్టేడియంలో జరిగే టోర్నీలో పాల్గొననుంది.

# కాంగ్రెస్ పార్టీ నుంచి 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**-గులాబీ కండువా కప్పి**

**ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో కృష్ణ సాగర్ గ్రామ పంచాయితీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి సుమారు 30కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.



సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. జాతీయ రాజకీయాల్లోకి బిఆర్ఎస్ తప్పక రాణిస్తుందని అన్నారు. భవిష్యత్తులో దేశ్ కి నేత సీఎం కెసిఆర్ కావడం ఖాయమని అన్నారు. కార్యకర్తల సక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో సీఎంగా బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ అభివృద్ధిలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో దూసుకుపోతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని సంక్షేమ పథకాల అమలులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. పక్ష నాయకులు ప్రభుత్వ పథకాలు సంక్షేమం చూసి తట్టుకోలేక పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు.

# తొర్రూరు వార్త

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు

నెల్లికుదురు, నవంబర్ 10, ప్రభాతవార్త




ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల ఉద్యోగులుగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్ళిన కళాశాల అధ్యాపకులు షేక్ సమీన, పెరుగు అనితలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి, శాలువాలతో సన్మానించి మెమోటోలను అందచేసి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మర్సకంట్ల అనీల్ కుమార్, అధ్యాపకులు ప్రకాష్ బాబు, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్, బాబు, యాకన్న, సతీష్, సుబాష్, స్పందన, అధ్యాపకేతర బృందం సైదా, ప్రదీప్, కెక్కర్ల లక్ష్మన్, బొనగిరి గౌరీశంకర్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలి

**-దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకుడు**

**-పలు పోలింగ్ స్టేషన్‌లు పరిశీలన**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకుడు ఎస్.గణేష్ అధికారులకు సూచించారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో ఆయన పర్యటించి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల పరిధిలోని తూరుబాక, నర్సాపురం, డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి, దుమ్ముగూడెం, బైరాగులపాడు తదితర పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ .. ఈ నెల 30వ తేదీన ఓట్లు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు నీడ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యాలను కల్పించాలని, పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన నియమాలు పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను దుమ్ముగూడెం అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎం.డి.వో జీ.ముత్యాలరావు, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రింట్ మీడియా బ్రోచర్‌ను ఆవిష్కరించిన గౌరవ అధ్యక్షుడు తోకల మోహన్‌రావు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన బ్రోచర్‌ను ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావు ఆవిష్కరించారు. బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనముగా ఎన్నుకోబడిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలను పత్రికల ద్వారా అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పండగ రాములు, ప్రధాన కార్యదర్శి వెంకన్న, కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఎం వెంకటరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల జోషి, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు గుద్దేటి ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు వివిబి చారి, బండారు మహేష్, దుద్దుకురు మురళి పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు పట్ల ఏకాగ్రత పెంచుకోవాలి

**-ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు మెడిటేషన్ మోటివేషన్ కార్యక్రమం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



విద్యార్థులు విద్య పట్ల ఏకాగ్రత పెంచుకోవాలని బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్ భద్రాచలం ప్రతినిధులు భావన, శ్రీనివాస్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం మండలంలోని కే.రేగుబల్లి 1 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడిటేషన్, మోటివేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులు చదువు పట్ల ఏకాగ్రత పెరుగుతుందని, పర్సనాలిటీ ఏ విధంగా విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలో విద్యార్థులకు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి విద్యపై ఏకాగ్రత పెంచుకుని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం టీ.నాగమణి, పీడీ జయ, డిప్యూటీ వార్డెన్ బీ.జానమ్మ, పీఈటీ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పర్యటన ప్రచార కన్వీనర్‌గా బొలిశెట్టి రంగారావు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు నియోజకవర్గ పర్యటన ప్రచార కన్వీనర్‌గా బీఆర్ఎస్ నాయకుడు బొలిశెట్టి రంగారావును నియమించారు. ఈ మేరకు రంగారావుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ మరియు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ తాత మధుసూదన్ నియామక పత్రాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ .. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## హోమియోపతి వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామంలో పర్ణశాల హోమియోపతి వైద్యాధికారి డా.రాజేష్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత హోమియోపతి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరానికి వచ్చిన గ్రామస్తులకు డా.రాజేష్‌బాబు అవగాహన కల్పిస్తూ హోమియోపతి వైద్యచికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ రోగాల భారిన పడిన ప్రజలు హోమియోపతి మందులు వాడినట్లు అయితే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. వైద్యశిబిరానికి వచ్చిన రోగులకు వైద్యచికిత్సలు నిర్వహించి ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేశారు.

## చిన్న అరుణాచలం క్షేత్రంలో దుకాణాల నిర్వహణకు వేలంపాటు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ చిన్నఅరుణాచల క్షేత్రం నందు కార్తీకమాసాన్ని పురస్కరించుకుని సంవత్సరం పాటు పూజాసామాగ్రి దుకాణాల నిర్వహణకు వేలంపాటలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి రెండు పూజా సామాగ్రి దుకాణాలకు వేలంపాటలు నిర్వహిస్తున్నామని, వేలంపాటలో పాల్గొనే ఆసక్తి గల వారు 8247259616, 9908229103 నెంబర్‌లకు ఫోన్‌లో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని మాత్రమే వేలంపాటలో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు చిన్న అరుణాచలక్షేత్ర నిర్వాహకులను సంప్రదించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# ఆపద సమయంలో షీ టీంను సంప్రదించాలి




**కేసముద్రం, నవంబర్ 10, ప్రభాతవార్త**

ఆపద సమయాల్లో మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా షీ టీం సహాయాన్ని పొందవచ్చని మానుకోట షీ టీం ఎస్ఐ సునంద సూచించారు. కేసముద్రంలోని టిడబ్ల్యు ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం షీ టీం గురించి ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో సునంద పలు విషయాలపై బాలికలకు అవగాహన కలిగించారు. మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వస్తే మౌనంగా భరించకుండా షీ టీంను సంప్రదించాలని అన్నారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగించాలని, అవసరమైన ఆత్మరక్షణ విద్యలు నేర్పించాలని సూచించారు. సోషల్‌మీడియా వాడుతున్నవారు పరిధి దాటి వ్యవహరించవద్దని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దని అన్నారు. మానవ అక్రమ రవాణాతో పాటు పలు హెల్ప్‌లైన్ల గురించి వివరించారు. ఇబ్బందులు ఎదురైన వారు షీ టీంకు ఫిర్యాదు చేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఇబ్బందులు పెట్టే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ స్వప్న, ఎఎస్ఐ కృష్ణమూర్తి, షీటీం ఎఎస్ఐ ఆనందం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవాలి




**గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని డిఆర్‌డిఓ సన్యాసయ్య కోరారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ నినాదాలు చేసారు. ఇవిఎంలు, వివి ప్యాట్‌ల వినియోగం గురించి అవగాహన కలిగించే అంశాలతో ఉన్న భారీ హోర్డింగ్స్‌ను బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసారు. అక్కడ నిర్వహించిన సమావేశంలో సన్యాసయ్య మాట్లాడుతూ ఉద్యోగులు, విద్యావంతులు ఓటర్లకు అవగాహన కలిగించాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, నోడల్ హెచ్ఎం భిక్షపతి, వైద్యాధికారి రాంబాబు, ఎపిఎం రవీందర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలు నమ్మి మోసపోవద్దు



**గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు పట్టని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఓట్ల కోసం వచ్చి చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మవద్దని, మోసపోతే గోస పడతామన్న విషయం మరచిపోవద్దని మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మచ్చర్ల, బ్రాహ్మణపల్లి, ఏపూరు, చక్రుతండా, దామరవంచ, దుబ్బగూడెం, గోవిందాపురం గ్రామాల్లో గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల వీధుల్లో ర్యాలీ నిర్వహించి ఏర్పాటు చేసిన సభల్లో ప్రచార రథంపై నుండి ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ తెలంగాణ ప్రాంతానికి చేసిన అన్యాయం అంతాఇంతా కాదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల పాలనలో సిఎం కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, చేపట్టిన అభివృద్ధి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ధరణి రద్దు చేస్తామని, మూడు గంటల కరంటే చాలని చెపుతున్న కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలన్నారు. పలు గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యేకు తమ సమస్యలను వివరించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య ఆధ్వర్యంలో పలువురు నిరసన తెలిపారు. ఎమ్మెల్యే గో బ్యాక్..కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినదించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యేతో పాటు ప్రచారరథంపై ఆయన వెంట ఉన్న నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎవరి ప్రచారం వారు చేసుకోవాలని, రాజకీయ స్వార్థంతో అడ్డుకోవడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, సంపత్‌రావు, సురేందర్, నర్సింహానాయక్, రహీం, సర్పంచ్ మౌనిక, లక్ష్మణ్‌రావులతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పానుగోడులో దేవేందర్‌రావు జయంతి

**గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

శ్రీనిధి విద్యాసంస్థల అధిపతి దివంగత మోత్కూరి దేవేందర్‌రావు 50వ జయంతిని మండలంలోని ఆయన స్వగ్రామమైన పొనుగోడులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలోని దేవేందర్‌రావు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యావేత్తగా, విద్యాసంస్థల అధిపతిగా ఆయన విద్యార్థులకు అందించిన సేవలను, గ్రామంలో చేపట్టిన సామాజిక కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆయన కుమారుడు నితిన్, సర్పంచ్ ముదురు భిక్షపతి, వార్డు మెంబర్ బెజ్జం రమేష్, కొండయ్య, మోత్కూరి వేణు, శ్రీనివాస్, యుగేంధర్, శ్రీకాంత్, అల్లోజు సత్తయ్య పాల్గొన్నారు.



## మున్నూరుకాపు సంఘం వార్షికోత్సవం



**కేసముద్రం రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని దన్నసరి గ్రామంలో శుక్రవారం మున్నూరుకాపు సంక్షేమ సంఘం మొదటి వార్షికో త్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యమత్యమే మహాబలంగా ముందుకు పోవాలని ఎలాంటి మనస్పర్ధలకు తావులేకుండా సంఘాన్ని అభివృద్ధి పర్చుకోవాలని అన్నారు. ఒకరి స్వలాభం కోసం కాదని సంఘాన్ని అందరం కలసికట్టుగా సమిష్టిగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. భవిష్యత్తులో సంఘం అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పింగిలి ప్రసాద్, రవీందర్, రాజేంద్రప్రసాద్, సందీప్, యాకయ్య, సురేష్, కులసంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం ఉన్నతపాఠశాలలో ఇటీవల జరిగిన బదిలీల్లో వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్ళిన హెచ్ఎం, ఉపాధ్యాయులను శుక్రవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల నోడల్ హెచ్ఎం చీర భిక్షపతి మాట్లాడుతూ ఏ పాఠశాలలోనైనా విద్యార్థులు బాగోగులే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని, అంకితభావంతో చేసే విధి నిర్వహణ వల్ల తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. బదిలీపై వెళ్లిన హెచ్ఎం హనుమంతరావుతో పాటు ఉపాధ్యాయులు చంద, రమేష్, ధర్మ, బాలు, డాక్టర్ సాంబయ్య, నారాయణ, భద్రాసింగ్‌లకు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఆత్మీయ వీడ్కోలు పలకడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బాషికాల సింధు, హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు చంద్రమౌళి, జగదీశ్వర్, రఘువీర్, రాంబాబు, వెంకటేశ్వర్లు, జ్యోతిరాణి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వద్ద పూజలు చేసిన హుసేన్‌నాయక్



**గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

బిజెపి మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేసిన ఆ పార్టీ గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ తొలుత తన స్వగ్రామమైన మండలంలోని మచ్చర్ల గ్రామంలో బొడ్రాయి వద్ద సతీమణి జమునతో కలిసి పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయన నివాసగృహంలో గణపతి హోమం నిర్వహించి అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. జన్మనిచ్చిన ఊరులోని గ్రామదేవతలను ప్రసన్నం చేసుకునేందుకు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ వేసేందుకు తన అనుచరగణంతో కలిసి మానుకోటకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపికి ఆదరణ పెరిగిందని, తన పాదయాత్ర ద్వారా ప్రజలందరినీ కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. తనను ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా తన ధృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని, మానుకోట చరిత్రను తిరగరాస్తానని అన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్నతో పాటు పలువురు ఆపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళికబద్ధంగా చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి :**

పోలైన ఓట్లను డిసెంబర్ 3వ తేదీన లెక్కింపుకు ప్రణాళికబద్ధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేందుకు జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ జిపాటిల్‌తో కలసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల నుండి వచ్చే ఈవీఎంలు, వీవిప్యాట్లతో వచ్చే వాహనాల రాకపోకలను బ్యాలెట్‌బాక్సుల భద్రతతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు, సాధారణ ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు, పోలింగ్ ఏజెంట్‌ల ఏర్పాట్లకు ఎలక్షన్ అబ్జర్వర్లు రిటర్నింగ్ అధి కారులకు, సిసి కెమెరా ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. అదే విధంగా మీడియా



సెంటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అందులో డిస్ప్లే ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు సమాచారం డిపిఆర్‌ఓకు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పాత్రికే యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సదు పాయాలు కల్పించాలని డిపిఆర్‌ఓను ఆదేశించారు.

# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**మొదటి పేజీ తరువాయి :**

ఆర్‌ఓన అడిగి తెలుకున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా జరగాలన్నారు. ఈ సందర్భంగా



పరిశీలకులు ఎలక్టోరల్ పరిశీలన గదిని, నోటీసు బోర్డుపై ప్రదర్శించిన నామి నేషన్ వేసిన వివరాలు, నామినేషన్ల సహాయ కేంద్రాన్ని, అనెగ్జర్ 19, ఫార్మట్ 26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫొటోలు, ఇతర నియోజక వర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివ రాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటీ చేసే గుర్తులు మొదలైనవి పరిశీ లించారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్య ర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన




వివరాలు తెలియజేసే అభ్యర్థుల కరదీపిక తదితర అందిం చాలని, నామినేషన్‌తో పాటు అభ్యర్థి సమ ర్పించిన పత్రాల వివరాలను నమోదు నామినేషన్ నాటి నుంచి అభ్యర్థుల ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కమిషనర్ అనిస్సూర్ రషీద్, ఎఆర్‌ఓ మహ్మద్ ఇక్బాల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్‌ఎస్‌లు ఒకే నాణానికి ఉన్న బొమ్మ బొరుసులాంటివి

**మొదటి పేజీ తరువాయి :**

రాజకీయాలు చేస్తాయి. ఒకదాని వెనుక ఒకటి పెద్ద పెద్ద కుంభకోణాలకి పాల్పడు తుంటా యన్నారు. తప్పు చేసిన వారిని నరేంద్రమోడి ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. అది లిక్కర్ స్కాం అయినా ఏ కుంభకోమైన సరే జైలు ఊసలు లెక్కపెట్టవలసిందే అన్నారు. ఈ తెలంగాణ ప్రభుత్వం దళితులకు బందిస్తానని మూడెకరాల భూమి ఇస్తానని దళిత ముఖ్యమంత్రి చేస్తానని హామి ఇచ్చి 50 లక్షల కోట్లు దళితులకి గిరిజనులకి ఖర్చు పెడుతామని చెప్పి ఈ రోజు ఎవరికి ఎటువంటి మేలు చేయ కుండా ఈ ముఖ్య మంత్రి మూర్ఖంగా పరిపాలన సాగి స్తున్నా రన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నేనే కడుతున్నానని రూపశిల్పి నేనేనని డ్రాయింగ్స్ కూడా నేనే ఇన్వాల్ అయి చేస్తున్నా నని ప్రగల్భాలు పలికిన ఈ ముఖ్య మంత్రి మేడిగడ్డ బ్యారేజ్ కృంగిపోతే మాత్రం నాకు ఎటువంటి సంబంధం లేదు అన్నట్టుగా ఉంటున్నాడన్నారు. గత ఐదు సంవత్స రాలుగా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా



ఇస్తున్న రేషన్‌ని ఇంకొక ఐదు సంవత్సరాలు ఉచితంగా ఇవ్వాలని నరేంద్రమోడి నిర్ణయించడం జరిగింద న్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో కేంద్ర మంత్రి 700 మెడికల్ కాలేజీలు కట్టిం చింది, 75 విమానాశ్రయాలు, 25 ఎమ్స్ కాలేజీలు, భార తదేశం ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద మెట్రో రైలు వ్యవస్థ కలిగి ఉన్నాము. గత తొమ్మిది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. విలేకరులకు అడిగిన ప్రశ్నలకి సమ్మాధానం ఇస్తూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 సీట్లలో కనసీం 8 సీట్లు కైవసం చేసుకుంటామని తెలంగాణలో అధికారాన్ని చేపట్టేం దుకు అవసరమైన స్థానాలని భారతీయ జనతా ఆర్టీ గెలుచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, వరంగల్ పార్లమెంట్ ప్రభారి మురళీధర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సదానందంగౌడ్, సంతోష్‌రెడ్డి, మీడియ సెంటర్ ఇంచార్జి మాచర్ల కుమార్‌స్వామి, కార్పొరేటర్ వసంత, భరత్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, విజయలక్ష్మి, మధు, సాగర్‌పాల్గొన్నారు.

# ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-గ్రామాల్లో ఎన్నికల అవగాహనపై సదస్సు**

*మల్హర్‌రావు, నవంబర్ 10, ప్రభాతవార్త*

ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకో వాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మో హన్ రెడ్డి అన్నారు. మండలంలోని నాచారం, అన్సాన్‌పల్లి గ్రామాలలో ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకూడదని, ఇలాంటి గొడవలు చేయకుండా శాంతిభద్రతలకు భంగం కల్గకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. ఏదైనా గొడవలు జరిగినట్లయితే పోలీసులు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల పోలీస్ పరిశీలకున్ని కలసిన జిల్లా ఎస్పి

*మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త*



రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీ లకులు ఆకాష్‌తోమర్‌ను స్థానిక విశ్రాంతి భవనంలో జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్ జిపాటిల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితులు, ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు భద్రతా పరంగా తీసుకుంటున్న అంశాలను జిల్లా ఎస్పి ఆయనకు వివరించారు.

# ఎన్నికల పరిశీలకులను కలసిన కలెక్టర్

*మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త*



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్‌కు చేరుకున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు ఇరా సంఘాల్, పోలీస్ పరిశీలకులు ఆకాష్‌తోమర్, ఎక్స్‌పెండేచర్ పరిశీలకులు బాబురాయలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక కలసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు తీసుకుంటున్న చర్యలపై వారికి వివరించారు. కలెక్టర్ వెంట ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ ఉన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ అబ్జర్వర్

*నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త*




భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ అబ్జర్వర్ రాజేష్‌కుమార్ ఐపీఎస్ 2014 బ్యాచ్ నర్సంపేట ఆరో కార్యాలయాన్ని మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరో కార్యాలయం తనిఖీలో భాగంగా నర్సంపేట రిటర్నింగ్ అధికారికి కృష్ణవేణి పోలీస్ అబ్జర్వర్‌కు స్వాగతం పలికారు. స్ట్రాంగ్ రూం నిర్వాహణపైన ఆరోకి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎసిపి తిరుమల్, నర్సంపేట ఏఆర్వో విశ్వప్రసాద్, సిఐలు కిషన్ రవీందర్, సంబంధిత అధికారులు వారి వెంట ఉన్నారు.

# పశ్చిమ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా దాస్యం నామినేషన్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ స్థానానికి బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం నామినేషన్ వేశారు. హనుమకొండలోని రెవెన్యూ అధికారి కార్యాలయంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి ఎల్ రమేష్‌కు మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, మాజీ కూడా చైర్మన్ యాదవరెడ్డితో కలిసి నామినేషన్ పత్రాన్ని సమర్పించారు.

